**విలేకరులు కావలెను**

**పెన్ సత్తా తెలుగు దినపత్రిక**

ఆంధ్రప్రదేశ్ అన్ని జిల్లా లకి పెన్ సత్తా దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇంచార్జ్ లు, మండల రిపోర్టర్లు కావలెను. వార్తలు పెట్టే వారికే ప్రాధాన్యత.

ఫోన్ నెం : 9885315759



RNI:APTEL/2023/87729

# పెన్ సత్తా

ప్రశ్నించడం అందరి హక్కు..

PEN SATTA Telugu Daily

సంపుటి : 4 | సంచిక :159 | ఎడిటర్ : చింతమనేని అనిల్ కుమార్ | సోమవారం 26 అక్టోబర్ 2026 | పేజీలు : 08 | వెల : 03

Published from Vishakapatnam Circulated by Vijayawada, Ongole, Chittoor, Kadapa, Tirupati. Nandyal, Hyderabad, Ananthapur, Kurnool






## ఢిల్లీలో ఎయిర్ క్వాలిటీ డౌన్

- ఉక్కిరిబిక్కిరవుతున్న ప్రజలు
- నిపుణుల హెచ్చరికలు
- శీతాకాలం సమీపించిన వేళ, ఢిల్లీలో మరోసారి కాలుష్యం కోరలు చాస్తోంది
- వాయు నాణ్యత తగ్గిపోయి హానికరగాలులతో దేశ రాజధాని ఉక్కిరిబిక్కిరవుతోంది.
- ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులపై ఇది తీవ్ర ప్రభావం

# ఏపీకి 'అర్ణబ్' తుపాను ముప్పు

- ఏపీ వైపు దూసుకొస్తున్న 'అర్ణబ్'..
- అధికారులను అప్రమత్తం చేసిన చంద్రబాబు
- అక్టోబర్ 28న బాపట్ల-విశాఖ మధ్య తీరం దాటే అవకాశం
- తీరం దాటే సమయంలో గంటకు 140 కి.మీ వేగంతో పెనుగాలులు
- భారీ వర్ష సూచనతో అప్రమత్తమైన ప్రభుత్వం, రంగంలోకి ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలు
- తుఫాను సన్నద్ధతపై సీఎం చంద్రబాబు ఉన్నత స్థాయి సమీక్ష



**అమరావతి**

బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం 'అర్ణబ్' తుపానుగా బలపడుతున్న నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అప్రమత్తమైంది. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదివారం ఉన్నతాధికారులతో అత్యవసర సమీక్షా సమావేశం నిర్వహించారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో చేపట్టాల్సిన ముందస్తు చర్యలు, సహాయక కార్యక్రమాలపై ఆయన కీలక ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్, డీజీపీ హరీశ్ గుప్తా, వివిధ జిల్లాల కలెక్టర్లు, ఆర్టీజీ అధికారులతో పాటు వ్యవసాయ, విద్యుత్, ఇరిగేషన్, హోం, వైద్యారోగ్య, పౌరసరఫరాలు, పురపాలక, పంచాయతీ రాజ్ శాఖల అధికారులు ఈ సమీక్షలో పాల్గొన్నారు. అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ, పక్కా ప్రణాళికతో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సీఎం స్పష్టం చేశారు. వాతావరణ శాఖ అంచనాల ప్రకారం, ప్రస్తుతం విశాఖపట్నానికి తూర్పు ఆగ్నేయంగా 850 కిలోమీటర్లు, కాకినాడకు 930 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉన్న వాయుగుండం వేగంగా వివరాలు 2లో..

# సరకు రవాణాలో ఏపీ పోర్టులకు దేశంలో 2వ స్థానం

- 2024-25తో పోలిస్తే 12% వృద్ధి
- దేశంలో నాన్-మేజర్ పోర్టుల సరకు రవాణా సామర్థ్యంలో మొదటి స్థానంలో గుజరాత్
- ఏపీ రెండో స్థానంలో ఉంది. 2024-25తో పోలిస్తే ఇది సుమారు 12% ఎక్కువ.
- విశాఖపట్నం పోర్టు నుంచి 2025-26లో 91.17 ఎంఎంటీల సరకు రవాణా జరగ్గా, గత ఆర్థిక సంవత్సరంలో అది 82.62 ఎంఎంటీలుగా ఉంది.



**అమరావతి**

రాష్ట్రంలోని పోర్టుల ద్వారా 2025-26లో సుమారు 210 మిలియన్ మెట్రిక్ టన్నుల (ఎమ్మీ) సరకు రవాణా జరిగింది. 2024-25తో పోలిస్తే ఇది సుమారు 12 శాతం ఎక్కువ. దేశంలో నాన్- మేజర్ పోర్టుల సరకు రవాణా సామర్థ్యంలో గుజరాత్ మొదటి స్థానంలో నిలవగా, ఏపీ రెండో స్థానంలో ఉంది. ఈ వివరాలను కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ 'డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ కమర్షియల్ ఇంటెలిజెన్స్ అండ్ స్టాటిస్టిక్స్-డీజీసీఐఎస్' తాజాగా వెల్లడించింది. విశాఖపట్నంలోని వివరాలు 2లో..



## ఉగ్రవాదం ప్రపంచ శాంతికి ప్రాణాంతకమైన ముప్పు

- ఉగ్రవాదాన్ని రాజకీయ సాధనంగా ఉపయోగించడం ఏమాత్రం ఆమోదయోగ్యం కాదు
- ప్రపంచ దేశాలు దృఢ సంకల్పంతో ఏకమై దీనిని ఎదిరించాలని పిలుపు
- విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్

## ఆర్థిక వ్యవస్థలపై దాడులే ఆధునిక యుద్ధాలు

- బ్యాంకింగ్ రంగానికి సైబర్ ముప్పు
- రూ.169 కోట్లతో ఏర్పాటు చేసిన ఈ సదుపాయాలు ఒడిశాతోపాటు దేశవ్యాప్తంగా ప్రజలకు ప్రయోజనం చేకూరుస్తాయి
- భారత బ్యాంకింగ్ వ్యవస్థను సైబర్ ఉగ్రవాదుల నుంచి కాపాడుకోవాల్సిన అవసరం ఉంది
- 'నేడు యుద్ధాలు కేవలం ఆయుధాలతో మాత్రమే జరగవని మనందరికీ తెలుసు
- ఒక దేశ ఆర్థిక వ్యవస్థపై దాడులు చేయడం ద్వారా కూడా ఆ దేశాన్ని బలహీనపరచవచ్చు
- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ



# పోలింగ్‌కు ముందే కూటమి సత్తా

- పలు మున్సిపాలిటీలు ఏకగ్రీవం
- పురపాలికల్లో పోలింగ్‌కు ముందే కూటమి సత్తా చాటింది
- పలు మున్సిపాలిటీల్లో కూటమి అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.
- టీడీపీ 47, బీజేపీ 2, జనసేన ఒక డివిజన్‌లో ఏకగ్రీవమయ్యాయి
- మేయర్ సహా 16 డివిజన్లకు ఎన్నికలు జరగనున్నాయి.



**అమరావతి**

రాష్ట్రంలో పురపోరులో పోలింగ్‌కు ముందే కూటమి సత్తా చాటింది. పలు మున్సిపాలిటీల్లో కూటమి అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు ఏకగ్రీవమైన అభ్యర్థులు ఎన్నికల రిటర్నింగ్ అధికారుల నుంచి డిక్లరేషన్ అందుకున్నారు. వైఎస్సార్ కడప జిల్లా ప్రొద్దుటూరు మున్సిపాలిటీని టీడీపీకి కైవసం చేసుకుంది. మున్సిపల్ ఛైర్మన్‌గా నంద్యాల రాఘవరెడ్డితో పాటు తెలుగుదేశానికి చెందిన 52 మంది కౌన్సిలర్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వారందరికీ మున్సిపల్ కార్యాలయంలో డిక్లరేషన్లు ఇచ్చారు. ప్రొద్దుటూరు మున్సిపాలిటీ అభివృద్ధి కోసం వివరాలు 2లో..



## మోదీపై ఖర్గే వివాదాస్పద వ్యాఖ్యలు

- చెలరేగిన రాజకీయ దుమారం
- దేశవ్యాప్తంగా నిరసనలకు బీజేపీ సిద్ధం!
- ప్రధాని మోదీకి, దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని బీజేపీ డిమాండ్
- ప్రభుత్వం ప్రజాస్వామ్య సూత్రాలు ఉల్లంఘిస్తోంది
- సర్ ప్రక్రియ ద్వారా ఎన్నికల్ని ప్రభావితం చేస్తోంది
- ఓ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ తండ్రిని ప్రస్తావిస్తూ ఖర్గే చేసిన వ్యాఖ్యలు వివాదానికి దారితీయగా

## ఆంధ్రప్రదేశ్‌పైకి దూసుకొస్తున్న

# అర్ణబ్

- ఏపీకి అతి తీవ్ర తుపాను ముప్పు..
- 8 జిల్లాల్లో హై అలర్ట్
- అక్టోబర్ 28న విశాఖ-బాపట్ల మధ్య తీరం దాటే అవకాశం
- బాపట్ల నుంచి విజయనగరం వరకు 8 జిల్లాలపై తీవ్ర ప్రభావం
- గంటకు 140 కిలోమీటర్ల వేగంతో బలమైన గాలులు వీచే సూచన
- ప్రభావిత ప్రాంతాల ప్రజల తరలింపునకు ప్రభుత్వ ఏర్పాట్లు



**అమరావతి**

ఆంధ్రప్రదేశ్‌కు తుపాను గండం పొంచి ఉంది. బంగాళాఖాతంలో ఏర్పడిన వాయు గుండం బలపడి, అతి తీవ్ర తుపానుగా మారి రాష్ట్రంపై పంజా విసరనుందని వాతావరణ సంస్థల నివేదికలు చెబుతున్నాయి. ఈ తుపానుకు 'అర్ణబ్' (సముద్రం) అని నామకరణం చేశారు. ప్రభావం ముఖ్యంగా బాపట్ల నుంచి విజయనగరం వరకు ఉన్న 8 తీరప్రాంత జిల్లాలపై అధికంగా ఉంటుందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరించింది. అక్టోబర్ 28న మధ్యాహ్నం సమయంలో విశాఖపట్నం-బాపట్ల మధ్య తీరం దాటే అవకాశం ఉందని, ఆ వివరాలు 2లో..

# ఏపీకి 'అర్ణబ్' తుపాను ముప్పు

-మొదటిపేజీ తరువాయి

బలపడుతోంది. ఇది అక్టోబర్ 26 ఉదయానికి తుపానుగా, అదే రోజు రాత్రికి తీవ్ర తుపానుగా, 27వ తేదీ నాటికి అతి తీవ్ర తుపానుగా మారే అవకాశం ఉందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. అక్టోబర్ 28న ఉదయం నుంచి మధ్యాహ్నం లోగా బాపట్ల--విశాఖపట్నం మధ్య తీరం దాటవచ్చని అంచనా వేస్తున్నారు. ప్రస్తుత అంచనాల ప్రకారం కోనసీమ-యానాం-కాకినాడ తీర ప్రాంతంలో తీరం దాటే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. తుపాను తీరం దాటే సమయంలో గంటకు 115 నుంచి 125 కిలోమీటర్ల వేగంతో పెనుగాలులు వీస్తాయని, కొన్ని సందర్భాల్లో గాలి వేగం గంటకు 140 కిలోమీటర్ల వరకు చేరవచ్చని హెచ్చరించారు.

**భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు**

తుఫాను ప్రభావంతో అక్టోబర్ 27, 28 తేదీల్లో ఉత్తరాంధ్ర, మధ్య కోస్తా జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని, కొన్ని చోట్ల అత్యంత భారీ వర్షాలు నమోదయ్యే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ముఖ్యంగా కాకినాడ, అనకాపల్లి, విశాఖపట్నం, కోనసీమ, తూర్పుగోదావరి జిల్లాలపై గాలులు, వర్షాల ప్రభావం తీవ్రంగా ఉంటుందని అంచనా వేశారు. అనకాపల్లి జిల్లాలో అత్యధికంగా సగటున 292.55 మి.మీ., అల్లూరి సీతారామరాజు జిల్లాలో 281.17 మి.మీ., విశాఖపట్నంలో 253.87 మి.మీ., శ్రీకాకుళంలో 249.18 మి.మీ. వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉంది. రాష్ట్రవ్యాప్తంగా ఐదు రోజుల సగటు వర్షపాతం 95 మి.మీ.గా ఉంటుందని అంచనా వేశారు.

**చంద్రబాబు ఉన్నతస్థాయి సమీక్ష**



సమీక్ష సందర్భంగా సీఎం చంద్రబాబు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. సముద్రంలో వేటకు వెళ్లిన మత్స్యకారుల బోట్లన్నీ వెంటనే తీరానికి తిరిగి వచ్చేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. సహాయక చర్యల కోసం రాష్ట్రంలో 10 ఎన్డీఆర్ఎఫ్, 11 ఎస్డీఆర్ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచినట్లు అధికారులు తెలిపారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం, పునరావాస కేంద్రాల్లో ఆహారం, తాగునీరు, వైద్య సదుపాయాలు ఏర్పాటు చేయడంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. విద్యుత్ పునరుద్ధరణకు అవసరమైన సామగ్రితో బృందాలను సిద్ధంగా ఉంచాలన్నారు. భారీ వర్షాల వల్ల వచ్చే వరద నీటిని రిజర్వాయర్లలోకి మళ్లించి, నీటిని నిల్వ చేసేందుకు ప్రణాళి కలు సిద్ధం చేయాలని ఇరిగేషన్ అధికారులకు సూచించారు. తుపాను తీవ్రత దృష్ట్యా ప్రజలు, అధికారులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని, సముద్రం అల్లకల్లోలంగా ఉంటున్నందున ఎవరూ వేటకు వెళ్లవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు.

# లోకల్ బాడీ ఎన్నికల్లో పతాక స్థాయికి ఘర్షణలు

**కర్నూలు :** ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా చోటుచేసుకుంటున్న పరిణామాలు రాష్ట్ర రాజకీయాలపై కొత్త ప్రశ్నలను లేవనెత్తుతున్నాయి. ప్రజాస్వామ్య ప్రక్రియలో కీలకమైన నామినేషన్ల దశలోనే అభ్యర్థులను అడ్డుకోవడం, పత్రాలను బలవంతంగా లాక్కొని చించేయడం, పరస్పరం దాడులకు దిగడం వంటి ఘటనలు కలవరపెడుతున్నాయి. అధికార తెలుగుదేశం పార్టీ, ప్రతిపక్ష వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు ఒకరిపై మరొకరు ఆరోపణలు చేసుకుంటుండటంతో అసలు తప్పు ఎవరిదన్నది తేల్చడం కష్టంగా మారింది. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియోలు కూడా ఇరు పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తల మధ్య ఘర్షణలు జరిగినట్లు చూపిస్తున్నాయి. ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే అభ్యర్థులకు నామినేషన్ దాఖలు చేసే అవకాశం కల్పించడం అధికారుల బాధ్యత. అలాంటి ప్రక్రియలోనే అడ్డంకులు ఎదురవుతున్నాయన్న ఆరోపణలు రావడం ఆందోళన కలిగిస్తోంది. కొన్ని ప్రాంతాల్లో వైసీపీ అభ్యర్థుల నామినేషన్ పత్రాలను టీడీపీ వర్గీయులు లాక్కొని చించేశారన్న వీడియోలు ప్రచారంలోకి వచ్చాయి. మరోవైపు వైసీపీ బలంగా ఉన్న ప్రాంతాల్లో టీడీపీ అభ్యర్థులపైనా దాడులు జరిగినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ ఘటనల్లో ఎవరు బాధితులు, ఎవరు బాధ్యులు అనే అంశాన్ని రాజకీయ వాదనల ఆధారంగా కాకుండా పూర్తి ఆధారాలతో నిర్ధారించాల్సిన అవసరం ఉంది.వైసీపీ రాష్ట్ర సమన్వయకర్త రామకృష్ణారెడ్డి వెల్లడించిన వివరాల ప్రకారం, రాష్ట్రంలోని 11 జిల్లాల్లో 76 హింసాత్మక ఘటనలు జరిగినట్లు ఆ పార్టీ ఆరోపించింది. వీటిలో వైఎస్సార్ కడప జిల్లాలో 22, పల్నాడులో 18, అన్నమయ్య, తిరుపతి జిల్లాల్లో కలిపి 11 ఘటనలు ఉన్నట్లు పేర్కొంది. అయితే ఈ ఆరోపణలను టీడీపీ ఖండిస్తోంది. ఎన్నికల్లో ఓటమి భయంతో వైసీపీ అనవసర వివాదాలు సృష్టిస్తోందని, ఎన్నికలను వాయిదా వేయించేందుకు ప్రయత్నిస్తోందని అధికార పార్టీ నేతలు విమర్శిస్తున్నారు.పెనుకొండ, కడప , చిత్తూరు , శ్రీకాళహస్తి , పులివెందుల వంటి ప్రాంతాల్లో నామినేషన్ల విషయంలో వివాదాలు చోటుచేసుకున్నట్లు



ప్రచారంలో ఉన్న వీడియోలు రాజకీయంగా చర్చకు దారితీశాయి. మరోవైపు పుంగనూరు పరిధిలోని సదుం, రాయచోటి, మాచర్ల ప్రాంతాల్లో టీడీపీ నేతలు, అభ్యర్థులపై దాడులు జరిగినట్లు ఆరోపణలు వచ్చాయి. చిత్తూరులో వాకర్ సాయంతో నామినేషన్ వేసేందుకు వెళుతున్న టీడీపీ మహిళా అభ్యర్థి అరుణకు ఎదురైన పరిస్థితికి సంబంధించిన వీడియో కూడా సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయింది. కర్నూలు, అన్నమయ్య, శ్రీసత్యసాయి, అనంతపురం జిల్లాల్లో వైసీపీ శ్రేణులు టీడీపీ అభ్యర్థులను అడ్డుకున్నట్లు ఆరోపణలు వచ్చాయి. అదే సమయంలో పల్నాడు, మార్కాపురం, తిరుపతి ప్రాంతాల్లో వైసీపీ అభ్యర్థులకు నామినేషన్ల విషయంలో ఆటంకాలు ఎదురైనట్లు ప్రచారం జరిగింది. కొన్ని ఘటనల్లో వాహనాలు ధ్వంసం కాగా, పోలీసు సిబ్బంది కూడా గాయపడినట్లు సమాచారం. జనసేన కార్యకర్తలపైనా కొన్ని చోట్ల వైసీపీ అభ్యర్థులను అడ్డుకున్నారన్న ఆరోపణలు వచ్చాయి.ఈ పరిణామాలతో పోలీసుల వ్యవహారశైలిపైనా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తమకు అనుకూలంగా వ్యవహరించడం లేదని ఇరు పార్టీల నేతలు పరస్పరం ఆరోపించుకుంటున్నారు. శ్రీసత్యసాయి జిల్లా చెన్నై కొత్తపల్లిలో నామినేషన్ కేంద్రం వద్ద అభ్యర్థులను అనుమతించే విషయంలో వివాదం తలెత్తినట్లు టీడీపీ నేతలు ఆరోపించారు. పోలీసులు లాఠీచార్జి చేయడంతో కొందరికి గాయాలైనట్లు కూడా పేర్కొన్నారు. ఈ ఆరోపణలపై పూర్తి వివరాలు, అధికారిక నిర్ధారణ అవసరం.మొత్తంగా చూస్తే, స్థానిక ఎన్నికలు రాజకీయ ఆధిపత్య పోరుకు వేదికగా మారుతున్నాయి. ఏ పార్టీకి బలం ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ఆ పార్టీ నేతలు తమ ఆధిపత్యాన్ని నిలబెట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. అయితే ఏ పార్టీకి చెందిన వారైనా నామినేషన్లను అడ్డుకోవడం, దాడులకు దిగడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమే. ఆరోపణలపై నిష్పక్షపాత విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవడంతో పాటు, ప్రతి అభ్యర్థికి స్వేచ్ఛగా నామినేషన్ దాఖలు చేసే అవకాశం కల్పించడమే ఎన్నికల వ్యవస్థపై ప్రజలకు నమ్మకం కలిగించే మార్గం.

# ఎన్నికల వివాదాలకు ఫుల్ స్టాప్ ఎప్పుడు

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ స్థానిక సంస్థల ఎన్నికల్లో అనూహ్యమైన రాజకీయ, చట్టపరమైన సమీకరణాలు వెలుగులోకి వస్తున్నాయి. స్థానిక పోరులో నామినేషన్ల ఘట్టం నుంచి మొదలైన వివాదం ఇప్పుడు అత్యున్నత న్యాయస్థానం వరకు చేరినప్పటికీ.. అధికార కూటమి, పొలిటికల్ సర్కిళ్లలో మరో ఆసక్తికరమైన ప్రచారం నడుస్తోంది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ క్షేత్రస్థాయిలో నామినేషన్లను అడ్డుకున్నారు అనే ప్రచారాన్ని ఉద్దేశపూర్వకంగానే తీవ్రతరం చేస్తోందనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఎంపీటీసీ, జెడ్పీటీసీ నామినేషన్ల తర్వాత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి ఎన్నికల బహిష్కరణ ప్రకటన వచ్చేలా మానసిక వాతావరణాన్ని సిద్ధం చేసుకుంటోందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రాష్ట్రంలోని పలు సమస్యాత్మక కేంద్రాలు, మున్సిపాలిటీలలో స్థానిక అధికారులు , పోలీసులు తీసుకుంటున్న భద్రతా చర్యలే. శాంతిభద్రతల సమస్య తలెత్తకుండా, అనవసర ఘర్షణలను నివారించేందుకు పోలీసులు నామినేషన్ కేంద్రాల వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేసి, సంబంధిత అభ్యర్థులు, ప్రతిపాదకులను మాత్రమే లోపలికి అనుమతిస్తున్నారు. అయితే, వైసీపీకి చెందిన కొందరు ముఖ్యనేతలు తమ అనుచరగణంతో భారీ రాలీలుగా నామినేషన్ కేంద్రాల వద్దకు వెళ్లేందుకు ప్రయత్నించినప్పుడు పోలీసులు అడ్డుకోవడం సాధారణ పరిపాలనా ప్రక్రియలో భాగమే. కానీ, దీన్నే పక్కాగా తమకు అనుకూలంగా మలుచుకుని మా నేతలను పోలీసులు దగ్గరుండి అడ్డుకుంటున్నారు, నామినేషన్లు వేయనివ్వడం లేదు అని వైసీపీ డిజిటల్ స్పేస్‌లో ముమ్మర ప్రచారం నిర్వహిస్తోందనేది టీడీపీ నేతల ఆరోపణ. గత



అసెంబ్లీ ఎన్నికల్లో ఎదురైన ఘోర పరాజయం తర్వాత వైసీపీ క్షేత్రస్థాయి యంత్రాంగం , ద్వితీయ శ్రేణి నాయకత్వం తీవ్రమైన నైరాశ్యంలో కూరుకుపోయింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోతే, గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో మిగిలి ఉన్న కొద్దిపాటి ఉనికి కూడా తుడిచిపెట్టుకుపోతుందనే భయం నాయకుల్లో వ్యక్తమవుతోంది. ఈ పరిస్థితుల్లో పోటీ చేసి ఓడిపోవడం కంటే.. ప్రభుత్వ అరాచకాలకు నిరసనగా ఎన్నికలను బహిష్కరించాం అనే నరేటివ్‌ను ప్రజల్లోకి తీసుకెళ్లడమే పార్టీ ప్రతిష్టకు క్షేమకరమని వైసీపీ అధిష్టానం ఆలోచిస్తున్నట్లు పొలిటికల్ టాక్ నడుస్తోంది. మున్సిపల్ నామినేషన్ల ప్రక్రియను వీలైనంత వివాదాస్పదం చేయడం ద్వారా తమ బహిష్కరణ నిర్ణయానికి పునాది వేసుకునే ప్రయత్నం సాగుతోందని తెలుస్తోంది. నామినేషన్లలో అక్రమాలు జరిగాయంటూ హైకోర్టు, సుప్రీంకోర్టులను ఆశ్రయిం చడం, ఆరోపణలను మీడియా వేదికగా నిరంతరం పబ్లిసిటీ చేయడం ద్వారా.. ఎన్నికల యంత్రాంగం పోలీసులు కూటమికి కొమ్ముకాస్తున్నారు, ఇలాంటి వాతావరణంలో ఎన్నికలు ప్రహసనంగా మారాయి అనే అభిప్రాయాన్ని బలంగా నాటాలని యత్నిస్తున్నారు. మా అభ్యర్థుల ప్రాణాలకు రక్షణ లేదు, అందుకే మేము ఈ ప్రజాస్వామ్య రహిత ఎన్నికలను బహిష్కరిస్తున్నాం అని బాహాటంగా ప్రకటించడానికి పార్టీకి ఒక బలమైన సాకు దొరుకుతుందని భావిస్తున్నారు.తమకు ప్రజా మద్దతు ఉందని, కానీ అధికార యంత్రాంగాన్ని అడ్డం పెట్టుకుని టీడీపీ నేతలు దౌర్జన్యాలకు పాల్పడుతూ, నామినేషన్ పత్రాలను లాక్కోవడం, అభ్యర్థులను భౌతికంగా అడ్డుకోవడం వల్లే తాము న్యాయపోరాటం చేయాల్సి వస్తోందని వారు వాదిస్తున్నారు. సుప్రీంకోర్టు కూడా నామినేషన్ల ప్రక్రియను సమీక్షించి గడువు పెంపును పరిశీలించాలని సూచించడమే తమ ఆరోపణలకు నిదర్శనమని వారు స్పష్టం చేస్తున్నారు. స్థానిక పోరులో సాగుతున్న ఈ యుద్ధం రాబోయే రోజుల్లో మరింత ఆసక్తికరంగా మారనుంది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఎస్ఈసీ , పోలీసులు ఎంతటి పటిష్ట భద్రత కల్పించినా, ఒకవేళ వైసీపీ నిజంగానే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలను బహిష్కరిస్తే.. అది రాష్ట్ర రాజకీయాల్లో సరికొత్త రగడకు దారితీస్తుంది. నామినేషన్ల గడువు సమీపిస్తున్న కొద్దీ వైసీపీ వ్యూహం బహిష్కరణ వైపా లేక పూర్తిస్థాయి పోరాటం వైపా అనేది తేలిపోనుంది.

## పోలింగ్‌కు ముందే కూటమి సత్తా

-మొదటిపేజీ తరువాయి

పట్టుదలతో పని చేస్తామని చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టబోతున్న రాఘవరెడ్డి తెలిపారు. కడప నగరపాలక ఎన్నికల్లో 50 డివిజన్‌లు ఏకగ్రీవమయ్యాయి. టీడీపీ 47, బీజేపీ 2, జనసేన ఒక డివిజన్‌లో ఏకగ్రీవమయ్యాయి. మేయర్ సహా 16 డివిజన్లకు ఎన్నికలు జరగనున్నాయి. బద్వేల్ మున్సిపల్ పీఠాన్ని తెలుగుదేశం కైవసం చేసుకుంది. ఛైర్‌పర్సన్‌గా సోమేసుల దివ్యతేజ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మైదుకూరు మున్సిపాలిటీ ఛైర్మన్ పీఠం టీడీపీ వశమైంది. ఛైర్మన్‌గా ధనపాల జగన్‌మోహన్ ఏకగ్రీవమయ్యారు. ఆళ్లగడ్డ మున్సిపల్ ఛైర్‌పర్సన్‌గా షేక్ అనీషా(టీడీపీ)తో పాటు 32 వార్డులను తెలుగుదేశం కైవసం చేసుకుంది. కమలాపురం నగర పంచాయతీ కూడా టీడీపీ కైవసం చేసుకుంది. ఛైర్‌పర్సన్‌గా స్వప్నతో పాటు 22 మంది టీడీపీ, ఒక బీజేపీ కౌన్సిలర్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాజంపేట మున్సిపాలిటీ ఛైర్‌పర్సన్‌గా తెలుగుదేశానికి చెందిన దొంతం గాయత్రి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు. ఎర్రగుంట్ల మున్సిపాలిటీ పీఠం బీజేపీ ఖాతాలో పడింది. ఛైర్‌పర్సన్‌గా గోర్ల మధులత ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 27 వార్డుల్లో కూటమి అభ్యర్థుల ఏకగ్రీవమయ్యారు. ఎర్రగుంట్లలో ఒక వార్డుకు మాత్రమే ఎన్నిక జరగనుంది. పులివెందుల మున్సిపాలిటీలో 20 వార్డులు టీడీపీ కైవసం చేసుకుంది. ఛైర్‌పర్సన్ సహా మరో 20 వార్డులకు ఎన్నికలు జరగనున్నాయి.

పల్నాడు జిల్లా దాచేపల్లి నగర పంచాయతీ ఛైర్మన్‌గా టీడీపీ అభ్యర్థి తంగేళ్ల శ్రీనివాసరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. దాచేపల్లిలో ఛైర్మన్‌తో పాటు 28వార్డుల్లో కూటమి అభ్యర్థులు ఏకగ్రీవమయ్యారు. గురజాల నగర పంచాయతీ ఛైర్మన్‌గా తెలుగుదేశానికి చెందిన నేలవల్లి బొల్లయ్యతో పాటు 23 వార్డుల్లో కూటమి అభ్యర్థుల ఏకగ్రీవంగా గెలుపొందారు. పిడుగురాళ్ల మున్సిపాలిటీపై కూడా టీడీపీ జెండా ఎగిరింది. తెలుగుదేశానికి చెందిన బాబావలి ఛైర్మన్?గా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అధికారులు ప్రకటించారు. చిలకలూరిపేట 48 వార్డుల్లో 16 వార్డుల్లో కూటమి అభ్యర్థులు ఏకగ్రీవం కాగా పురపాలక ఛైర్‌పర్సన్ బరిలో ఐదుగురు అభ్యర్థులు ఉన్నారు.

ప్రకాశం జిల్లా దర్శి మున్సిపాలిటీ జనసేన కైవసం చేసుకుంది. ఛైర్‌పర్సన్‌గా దారం సుబ్బారావుతో పాటు 28 వార్డుల్లో కూటమి అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కనిగిరి మున్సిపాలిటీపై టీడీపీ జెండా ఎగిరింది. ఛైర్‌పర్సన్‌గా తిరుపతమ్మతో పాటు 30 మంది కౌన్సిలర్ అభ్యర్థులు ఏకగ్రీవమయ్యారు. అనంతపురం జిల్లాలోని తాడిపత్రి మున్సిపాలిటీలో 48 వార్డులకు 30 వార్డుల్లో టీడీపీ అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 37వ వార్డు కౌన్సిలర్‌గా జేసీ ప్రభాకర్‌రెడ్డి గెలుపొందారు. ఆత్మకూరు మున్సిపాలిటీని టీడీపీ కైవసం చేసుకుంది. మున్సిపల్ ఛైర్మన్‌గా గోవిందరాజులు(టీడీపీ)తో పాటు 32 వార్డులకు 27 వార్డులు ఏకగ్రీవమయ్యాయి.

అన్నమయ్య జిల్లా రాయచోటి మున్సిపాలిటీని తెలుగుదేశం కైవసం చాటింది. రాయచోటి ఛైర్మన్‌గా బోనమల ఖాదర్‌వలి(టీడీపీ)తో పాటు 44 వార్డుల్లో కూటమి అభ్యర్థులు ఏకగ్రీవమయ్యారు. తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు మున్సిపాలిటీలోని నాలుగు వార్డుల్లో టీడీపీకి చెందిన అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 2 మున్సిపాలిటీలను తెలుగుదేశం కైవసం చేసుకుంది. పుంగనూరు మున్సిపాలిటీ ఛైర్‌పర్సన్ నయామ్‌తాజ్(టీడీపీ) 32 వార్డులు ఏకగ్రీవమయ్యాయి. నగరి మున్సిపాలిటీ ఛైర్‌పర్సన్ సహా 3 వార్డులకు ఏకగ్రీవంగా అభ్యర్థులు ఎన్నికయ్యారు. నగరి మున్సిపల్ ఛైర్‌పర్సన్‌గా శ్రీనివాసన్(టీడీపీ) విజయం సాధించారు.చిత్తూరు నగరపాలిక సంస్థ ఎన్నికల్లో 51 డివిజన్లు, కుప్పం మున్సిపాలిటీలో 13 వార్డులను తెలుగుదేశం కైవసం చేసింది.

## ఆంధ్రప్రదేశ్‌పైకి దూసుకొస్తున్న 'అర్ణబ్'

-మొదటిపేజీ తరువాయి

సమయంలో గంటకు 140 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీయొచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమై సహాయక చర్యలకు సిద్ధమైంది. ఈ తుపాను గత ఏడాది వచ్చిన 'మొంథా' తుపాను కంటే తీవ్రంగా ఉండొచ్చని ఏపీఎస్డీఎంఏ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. ఫోన్‌లో 'ది హిందూ'తో మాట్లాడుతూ, రాష్ట్రంలో ఎలాంటి విపత్కర పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు పూర్తి సన్నద్ధతతో ఉన్నామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఇప్పటికే 12 రాష్ట్ర విపత్తుల స్పందన దళం 7 జాతీయ విపత్తుల స్పందన దళం బృందాలు ఉన్నాయని, ముందుజాగ్రత్త చర్యగా మరో మూడు చీణ=ఖీ బెటాలియన్లను కేంద్రం నుంచి అభ్యర్థించినట్లు వివరించారు. తుపాను తీవ్రతకు పాత కచ్చా ఇళ్లు, చెట్లు పూర్తిగా దెబ్బతినే ప్రమాదం ఉందని, పక్కా ఇళ్లకు కూడా స్వల్ప నష్టం వాటిల్లవచ్చని ఆయన అంచనా వేశారు. బాపట్ల, కృష్ణా, పశ్చిమ గోదావరి, అంబేద్కర్ కోనసీమ, కాకినాడ, అనకాపల్లి, విశాఖపట్నం, విజయనగరం జిల్లాల్లోని లోతట్టు ప్రాంతాల ప్రజలను అక్టోబర్ 27వ తేదీలోగా సురక్షిత ప్రాంతాలకు, పునరావాస కేంద్రాలకు తరలించాలని జిల్లా కలెక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు ప్రఖర్ జైన్ వెల్లడించారు. ఈ పునరావాస కేంద్రాలలో పారిశుద్ధ్యం, నిత్యావసర సరుకుల నిల్వలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. తిరుపతి, నెల్లూరు జిల్లాలపై తుపాను ప్రభావం పెద్దగా ఉండకపోవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. ఆదివారం మధ్యాహ్నానికే తూర్పు మధ్య, ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం తీవ్ర వాయుగుండంగా మారింది. ఇది సోమవారం తెల్లవారుజామున తుపానుగా, మంగళవారానికి తీవ్ర తుపానుగా మారే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (×వీణ) తెలిపింది. సోమవారం శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లో అక్కడక్కడా భారీ వర్షాలు కురవొచ్చని, మంగళవారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా వర్ష తీవ్రత పెరిగే అవకాశం ఉందని పేర్కొంది. ఆదివారం తిరుపతి, చిత్తూరు జిల్లాల్లో 40 మిల్లీమీటర్ల లోపు మోస్తరు వర్షపాతం నమోదైంది. భారత వాతావరణ శాఖ గణాంకాల ప్రకారం, 1971 నుంచి 2026 మధ్య ఆంధ్రప్రదేశ్ తీరాన్ని 61 తుపానులు తాకగా, వాటిలో హుద్‌హుద్‌తో సహా 10 తుపానులను 'అతి తీవ్ర తుపానులు'గా వర్గీకరించారు. ఈ కేటగిరీలో చివరిసారిగా 2018లో 'తిత్లీ' తుపాను పలాస సమీపంలో తీరం దాటింది. ఇప్పటికే విశాఖ తీరంలో సముద్రం అల్లకల్లోలంగా ఉంది. ప్రజలకు సహాయం కోసం 112, 1070, 1800 425 0101 టోల్ ఫ్రీ నంబర్లను ప్రభుత్వం అందుబాటులో ఉంచింది.

## సరకు రవాణాలో ఏపీ పోర్టులకు దేశంలో 2వ స్థానం

-మొదటిపేజీ తరువాయి



మేజర్ పోర్టు, గంగవరం, కాకినాడ డీప్ వాటర్, కృష్ణపట్నం, కాకినాడ యాంకరేజ్, రవ్వ నాన్-మేజర్ పోర్టుల ద్వారా సరకు రవాణా సామర్థ్యం ఏటా సుమారు 327.5 ఎంఎంటీలుగా ఉంది. ఇందులో 64.12 శాతం మాత్రమే రవాణా చేయడం సాధ్యమైంది. దీన్ని మరింత పెంచాలన్నది ప్రభుత్వ లక్ష్యం. నిర్మాణంలో ఉన్న రామాయపట్నం, మూలపేట, మచిలీపట్నం, కాకినాడ పోర్టులను పూర్తి చేయడం ద్వారా దేశంలోని నాన్-మేజర్ ఓడరేవుల కార్గో సామర్థ్యంలో 20 శాతం వాటా సాధించాలని భావిస్తోంది.

**సరకు రవాణాలో 10.35% పెరుగుదల**

విశాఖపట్నం పోర్టు నుంచి 2025-26లో 91.17 ఎంఎంటీల సరకు రవాణా జరగ్గా, గత ఆర్థిక సంవత్సరంలో అది 82.62 ఎంఎంటీలుగా ఉంది. ఈ ప్రకారం సరకు రవాణాలో 10.35 శాతం పెరుగుదల నమోదైంది. ఇదే వ్యవధిలో రాష్ట్రంలోని నాన్-మేజర్ పోర్టుల ద్వారా 118.83 ఎంఎంటీల సరకు రవాణా జరిగింది. 2024-25లో ఇది 104.32 ఎంఎంటీలుగా ఉంది. గత ఏడాదితో పోలిస్తే కార్గో రవాణా 14.51 ఎంఎంటీలు పెరిగింది. నౌకల టర్న్ ఎరౌండ్ సమయం తగ్గించడం, పోర్టులో సౌకర్యాలు మెరుగు పరచడం కార్గో రవాణా పెరగడానికి కారణమని అధికారులు తెలిపారు.

**ఏటా 109 ఎంఎంటీల సరకు రవాణా**

రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న నాలుగు కొత్త పోర్టులను అందుబాటులోకి తేవడం ద్వారా 2026-27లో కార్గో రవాణా సామర్థ్యాన్ని రెట్టింపు చేయాలన్నది ప్రభుత్వ లక్ష్యం. అందుకు అనుగుణంగా ఏపీ మారిటైం పాలసీని రూపొందించింది. రాష్ట్రంలోని నాన్-మేజర్ పోర్టుల మొత్తం సరకు రవాణా సామర్థ్యాన్ని ఏడాదికి 191 ఎంఎంటీల నుంచి 285 ఎంఎంటీలకు పెంచాలన్నదే పాలసీ లక్ష్యం. నాలుగు కొత్త పోర్టుల మొదటి దశ నిర్మాణం పూర్తయితే ఏటా 109 ఎంఎంటీల సరకు రవాణా సామర్థ్యం అందుబాటులోకి వస్తుంది.

# మేయర్, కార్పొరేటర్ అభ్యర్థులకు ప్రచారంలో పెమ్మసాని.




**గుంటూరు, పెన్ సత్తా, అక్టోబర్ 25:** కార్పొరేషన్ ఎన్నికల సందర్భంగా నగర పరిధి లో టిడిపి తరపున మేయర్ అభ్యర్థి కోవెలమూడి లక్ష్మీ అపర్ణ, 19 వ వార్డు నుంచి జనసేన పార్టీ తరపున పోటీ చేస్తున్న కార్పొరేటర్ అభ్యర్థి దాసరి లక్ష్మీ దుర్గ, నియోజకవర్గ ఎమ్మెల్యే రామాంజనేయులు తో కలిసి గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ ఏటుకూరులో జరిగిన ప్రచార కార్యక్రమాల్లో ఆదివారం పాల్గొన్నారు. ఏటుకూరు వీరాంజనేయ స్వామి దేవాలయం నుంచి ప్రారంభ మైన ఈ ప్రచార కార్యక్రమం బ్యాంకు బజార్ రోడ్డు, సాయిబాబా గుడి రోడ్డు, నలకా వారి బజార్, దర్గా బజార్, బొడ్డురాయి సెంటర్ మీరుగా అమ్మవారి దేవాలయం వరకు సాగగా, అభ్యర్థుల విజయానం కాంక్షిస్తూ ప్రచారంలో పాల్గొన్న పెమ్మసాని స్థానిక ప్రజలకు అభివాదం చేస్తూ, కూటమి తరపున పోటీ చేస్తున్నటువంటి అభ్యర్థులకు ఓటు వేయాలని అభ్యర్థించారు. పెమ్మసాని మాట్లాడుతూ జనసైనికుల కంచుకోట, పవన్ కళ్యాణ్ అభిమానుల పురిటిగడ్డ అయిన ఏటుకూరు ఓటర్ మహాశయులకు నా నమస్కారాలు అన్నారు. గత ఎన్నికలలో మీరందరూ అందించిన సహకారం వల్ల ఊహించని రీతిలో మెజారిటీ సాధించి ఈరోజు రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా మన పార్లమెంట్ల అభివృద్ధి జరగడానికి సాధ్యమైందన్నారు. రూ. 576 కోట్ల నిధులతో అమృత్ 2.0 పథకం ద్వారా తాగునీరు అందించే సౌకర్యం అందుబాటు లోకి తీసుకురావడం సాధ్యమైంది. ఈ పథకం ద్వారా గుంటూరు రూరల్ లో ఉన్నటువంటి ఏటుకూరు ప్రాంత ప్రజలకు కూడా తాగునీటికి సమస్య లేకుండా పరిష్కారం అవుతుందన్నారు. జనసేన నాయకులు ఉగ్గిరాల సీతారామయ్య స్థానికంగా ఉన్నటువంటి సమస్యలను మీ అందరి తరపున మాకు వివరించారు. ఆయా నాయకుల చొరవ కారణంగా స్థానికంగా ఉన్నటువంటి కార్పొరేషన్ లో ఉన్నటువంటి ఎన్నో సమస్యలను పరిష్కరించగలిగాం అని తెలిపారు. ఈ క్రమంలో స్థానిక ఎన్నికల సందర్భంగా కూటమి పార్టీలు బలపరిచినటువంటి మేయర్ అభ్యర్థి కోవెలమూడి లక్ష్మి అపర్ణ ని, అలాగే కార్పొరేటర్ అభ్యర్థి దాసరి లక్ష్మీ దుర్గా ని అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరుతున్నామన్నారు. రాబోయే పదేళ్లలో గుంటూరు ప్రాంతాన్ని రాష్ట్రంలో ఒక రోల్ మోడల్ గా తీర్చిదిద్దుతామని భరోసా ఇస్తున్నాను అన్నారు. మేయర్ అభ్యర్థి లక్ష్మీ అపర్ణ మాట్లాడుతూ
గుంటూరు నగర పార్లమెంట్ అభివృద్ధికి పెమ్మసాని చంద్రశేఖర్ చేస్తున్న కృషి ఎంతో గర్వించదగినది, ఆయన అడుగుజాడల్లోనే నేనూ నడుస్తూ గుంటూరు కార్పొరేషన్ పరిధి అభివృద్ధికి కృషి చేస్తాను అని తెలిపారు. కూటమి బలపరిచిన 19 వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి దాసరి లక్ష్మీ దుర్గా తో కలిసి నేను స్థానిక వార్డు కార్పొరేషన్ అభివృద్ధికి పాటుపడతాను అని ప్రజలకు వాగ్దానం ఇచ్చారు. కార్పొరేటర్ అభ్యర్థి దాసరి లక్ష్మీ దుర్గ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం బలపరిచినటువంటి నేను, మేయర్ అభ్యర్థిగా లక్ష్మీ అపర్ణ కలిసి డివిజన్ అభివృద్ధికి పాటుపడతామన్నారు. గత ఐదేళ్ల సమయం లోనూ డివిజన్ అభివృద్ధికి ఎంతగానో కృషి చేశానన్నారు. స్థానిక ప్రజల సమస్యలకు పరిష్కారం చూపుతూ, మౌలిక సదుపాయాలను ప్రతి నిమిషం పరిశీలిస్తూ అభివృద్ధికి పాటుపడ్డాను. మరోసారి స్థానిక ఎన్నికల సందర్భంగా మీ ముందుకు వస్తున్నాను. మీ అమూల్య మైన ఓటును కార్పొరేటర్ అభ్యర్థిగా నాకు గాజు గ్లాసు పై, అలాగే మేయర్ అభ్యర్థిగా లక్ష్మీ అపర్ణ కి సైకిల్ గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని కోరుతున్నామన్నారు. ఎమ్మెల్యే రామాంజనేయులు మాట్లాడుతూ ఒకవైపు జనసేన మరో వైపు తెలుగుదేశం కలిసి గుంటూరు నగర అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. అలాగే కార్పొరేటర్ అభ్యర్థిగా జనసేన నుంచి ఒక లక్ష్మీదేవి, అలాగే టిడిపి తరపున మేయర్ అభ్యర్థిగా మరో లక్ష్మీదేవి కలిసి వార్డులో నిధుల వర్షం కురిపించ బోతున్నారు. ఇతర పార్టీ అభ్యర్థులు ఎవరైనా ఉంటే చాలెంజ్ చేస్తున్నాను, మీరు వేసిన రోడ్డు గానీ, డ్రైనేజీ గానీ, కల్వర్టులు గాని ఈ వార్డులో నిర్మించి ఉంటే చూపించి, ఓట్లు అడగండి. మేము 2024 ఎన్నికల సమయంలో ఇక్కడకు వచ్చినప్పుడు 74 వ సర్వే నెంబరు సమస్యకు విముక్తి కల్పించండి అని కోరారు. ఐదేళ్లు కాదు కేవలం రెండేళ్ల లోనే ఈ సమస్యకు పరిష్కారం చూపించి ఈరోజు స్థానిక ఎన్నికలలో ఓటు అడగడం కోసం ధైర్యంగా ముందుకు వచ్చాము అని ప్రజలకు తెలిపారు. కూటమి అభ్యర్థులకు అత్యధిక మెజారిటీ ఇచ్చి గెలిపించాలి అని కోరారు. ఈ ప్రచారంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మార్వాడి సంఘ ఆత్మీయ సమావేశంలో పెమ్మసాని.






**గుంటూరు, పెన్ సత్తా, అక్టోబర్ 25:** నగరానికి చెందిన మార్వాడి సంఘ ఆత్మీయ సమావేశం నగరం లోని స్థానిక ఓ కన్వెన్షన్ హాల్లో ఆదివారం జరిగింది. సంఘ పెద్దల ఆహ్వానం మేరకు ఈ సమావేశానికి గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ కూటమి ప్రభుత్వం బలపరిచిన మేయర్ అభ్యర్థి కోవెలమూడి లక్ష్మీ అపర్ణ తో కలిసి ఆదివారం పాల్గొనడం జరిగింది. సమావేశంలో పెమ్మసాని మాట్లాడుతూ ఏ ప్రాంతంలో అయినా ఉద్యోగాలు రావాలన్నా, ఆర్థిక అభివృద్ధి జరగాలన్న స్మాల్, మీడియం ఇండస్ట్రీస్, వ్యాపారాలు ఉంటేనే ఆ ప్రాంతం అభివృద్ధి చెందుతుందన్నారు. అలాగే సమాజ సంప్రదాయాలను పాటిస్తూ, ఉమ్మడి కుటుంబాల స్ఫూర్తిని 10 మందికి పంచుతున్న మార్వాడి, జైన్ సోదరుల సంప్రదాయాలు ఈ సమాజానికి మార్గదర్శకం అని తెలిపారు. ఈ రోజు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో భారతదేశం ఎంతో అభివృద్ధి చెందుతుంది. గతంలో భారతదేశంలో మొబైల్ కంపెనీ తయారు చేసే కంపెనీలు రెండే ఉంటే, వాటిని ఎన్నో రెట్లు పెంచిన ఘనత మన ప్రధాని నరేంద్ర మోదీ కే చెందుతుంది. 12 సంవత్సరాల క్రితం కంటే ఈరోజు 50 రెట్లు విద్యుత్ మెగావాట్ల సామర్థ్యాన్ని పెంచిన ఘనత మన మోదీ దన్నారు. విమానాశ్రయాలు, రహదారులు, జాతీయ రహదారులు, పరిశ్రమలు సాంకేతిక పరంగా ఈ రాష్ట్రం, భారతదేశం అభివృద్ధి చెందుతుంది. ఒక సామాన్యుడి ఆదాయం రూ. 12 లక్షల లోపు ఏడాదికి ఉండే వారికి ఆదాయ పన్ను లేకుండా మినహాయింపు ఇచ్చిన ఘనత ఈ కేంద్ర ప్రభుత్వానికే దక్కుతుంది. అలాంటి గొప్ప ఆశయాలు ఉన్నటువంటి బిజెపి ప్రభుత్వానికి మా తెలుగుదేశం పార్టీ, జనసేన నిరంతరం వెన్నుదన్నుగా ఉంటుందన్నారు.
ఒకప్పుడు స్టాక్ మార్కెట్లో విదేశీ పెట్టుబడులు ఎంతో గొప్పగా ఉండేవి. ఇప్పుడు కొంత మంది చేస్తున్న వివాదాల కారణంగా స్టాక్ మార్కెట్ల విలువ తగ్గిపోతుంది. భారతదేశంలో ఎక్కడా లేనివిధంగా మన ఆంధ్రప్రదేశ్లో ఉన్నటువంటి కూటమి ప్రభుత్వాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉందన్నారు. ఇవాళ దాదాపు రూ. 600 కోట్ల రూపాయలతో 7 ఆర్.ఓ.బి.లను తీసుకువచ్చాము. రూ.571 కోట్లతో అమృత్ భారత్ 2.0 ద్వారా తాగునీటి సౌకర్యాలను తీసుకువచ్చాము. అలాగే రూ. 400 కోట్లతో రోడ్లు, డ్రైనేజీల నిర్మాణాలను చేపడుతున్నాము. ఈ రోజు శంకర్ విలాస్ నిర్మాణం అంత శరవేగంగా జరుగుతున్నా సరే, కొందరు ఎన్నో సాకులు కడుతున్నారు. అవసర మైతే నా సొంత డబ్బులు ఇచ్చి, నష్టపరిహారం అందించి మరీ, శంకర్ విలాస్ వంతెన నిర్మాణానికి పూర్తి చేయడానికి బాధ్యత తీసుకుంటాను అని పెమ్మసాని తెలిపారు. మీరెప్పుడూ వివాదాలకు, సమస్యలకు దూరంగా ఉంటూ అభివృద్ధిని, సంక్షేమాన్ని కోరుకునే మార్వాడి, జైన్ సోదరుల మనోభావాలను గౌరవించే విధంగా మేము బాధ్యత తీసుకుంటామని వారికి తెలిపారు. మేయర్ అభ్యర్థి కోవెలమూడి లక్ష్మీ అపర్ణ మాట్లాడుతూ గుంటూరు అభివృద్ధిలో మార్వాడి సంఘ సభ్యుల భాగస్వామ్యం ఎంతో ముఖ్యం. ఈ మార్వాడి సంఘం తరపున చేస్తున్నటువంటి గో సేవ, సామాజిక సేవ ఎంతో అభినందించదగింది. నగరానికి ముఖ్యంగా కావాల్సిన మౌలిక సదుపాయాలను, అభివృద్ధిని చేసి చూపిస్తానని హామీ ఇస్తున్నాను అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఈ ఆత్మీయ సమావేశం వేదికగా మాకు భారీ మెజారిటీ అందించవలసిందిగా కోరుతున్నాను అని విజప్తి చేసారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ కోవెలమూడి (రవీంద్ర) నాని, ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు గాదె వెంకటేశ్వర రావు, గుంటూరు జిల్లా బిజెపి అధ్యక్షులు తిరుపతి రావు, టిడిపి నాయకులు ఉగ్గిరాల సీతారామయ్య, మాజీ కార్పొరేటర్ ఈరంటి వరప్రసాద్ (బాబు), జుగ్ రాజ్ జైన్ భండారి, వినోద్ జైన్, రాజేంద్ర జైన్ తదితరులు పాల్గొన్నారు.

# జనసేనలో చేరిన వైఎస్సార్సీపీ నాయకులు.

**అనకాపల్లి, పెన్ సత్తా, అక్టోబర్ 25:** అనకాపల్లి మండలానికి చెందిన పలువురు వైఎస్సార్సీపీ నాయకులు మాజీ మంత్రి, అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ఆధ్వర్యంలో జనసేన పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు జనసేన పార్టీ కండువాలు కప్పుకొని పార్టీలో చేరికను ప్రకటించారు. జనసేన పార్టీలో చేరిన వారిలో బగులవాడ మాజీ సర్పంచ్ మజ్జి వెంకట అప్పారావు, పిసినగాడ మాజీ సర్పంచ్ ఎల్లపు వెంకట రమేష్, వెంకుపాలెంకు చెందిన రాపేటి నాగేశ్వరరావు, పలువురు ఉన్నారు.



## కూటమి అభ్యర్థుల విజయానికి సమష్టిగా కృషి చేయాలి.

వలస నాయకుల ప్రచారాన్ని పట్టించు కోవద్దు అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లండి.

స్థానిక సంస్థల ఎన్నికల పై పార్టీ క్యాడర్‌కు దిశానిర్దేశం చేసిన మంత్రి సవిత.



**పెనుకొండ, పెన్ సత్తా, అక్టోబర్ 25:** స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి ప్రతి ఒక్కరూ సమన్వయంతో కృషి చేయాలని మంత్రి సవిత పిలుపు నిచ్చారు. పెనుకొండ లోని తెలుగుదేశం పార్టీ క్యాంపు కార్యాలయంలో గోరంట్ల, పరిగి, పెనుకొండ ప్రాంతాలకు చెందిన బూత్ ఇన్‌ఛార్జులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, డీలర్లతో ఆమె సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులకు పలు సూచనలు చేస్తూ, స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ సమష్టిగా పనిచేయాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో ఒక్క పరిశ్రమను కూడా తీసుకురాలేదని, డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ నియామకాలు చేపట్టలేదని విమర్శించారు. కూటమి ప్రభుత్వం యువతకు రాజకీయాల్లో అవకాశాలు కల్పిస్తోందని, కియా పరిశ్రమ రాకతో వేలాది మందికి ఉపాధి అవకాశాలు లభించాయని తెలిపారు. స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరగడంతో వలసలు తగ్గుముఖం పట్టాయని పేర్కొన్నారు. ఇతర నియోజకవర్గాల నుంచి పెనుకొండ వస్తున్న వైసీపీ నాయకులు రాజకీయ లబ్ధి కోసం ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారని మంత్రి విమర్శించారు. అలాంటి ప్రచారాలను పట్టించు కోకుండా, ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాల పై దృష్టి సారించాలని పార్టీ శ్రేణులకు సూచించారు. ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలు, ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. గతంలో వైసీపీకి ఒక్క అవకాశం ఇచ్చిన ప్రజలకు ఆ ప్రభుత్వం తీవ్ర నష్టం కలిగించిందని మంత్రి సవిత విమర్శించారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అభివృద్ధి, ఉపాధి కల్పనకు ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాల్లోనూ కూటమి అభ్యర్థులను గెలిపించేందుకు బూత్ స్థాయి నుంచి పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేక మై, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ ఎన్నికలకు సిద్ధం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## వద్దిపర్రు గ్రామం తెలుగుదేశం మయం.

వైసీపీ ని వీడి తెలుగుదేశం పార్టీలో చేరిన 25 కుటుంబాలు.

కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.




**కొత్తపేట, పెన్ సత్తా, అక్టోబర్ 25:** ఆత్రేయపురం మండలం వద్దిపర్రు గ్రామంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. వైసీపీ నుండి వీరవల్లి సుబ్రహ్మణ్యం, అనుచరుల 25 కుటుంబాలు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. వారందరికీ కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానంద రావు పసుపు కండువా కప్పి పార్టీ లోకి ఘనంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యానంద రావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అభివృద్ధి, సంక్షేమ పాలనకు ఆకర్షితులై ప్రతి గ్రామం నుండి వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలోకి వలసలు కొనసాగుతున్నాయన్నారు. వద్దిపర్రు గ్రామ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని, పార్టీ లోకి వచ్చిన ప్రతి ఒక్కరికీ సముచిత గౌరవం, ప్రాధాన్యత ఉంటుందన్నారు.

## జనసేనలో చేరిన వైఎస్సార్సీపీ నాయకులు.



**అనకాపల్లి, పెన్ సత్తా, అక్టోబర్ 25:** అనకాపల్లి మండలానికి చెందిన పలువురు వైఎస్సార్సీపీ నాయకులు మాజీ మంత్రి, అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ఆధ్వర్యంలో జనసేన పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు జనసేన పార్టీ కండువాలు కప్పుకొని పార్టీలో చేరికను ప్రకటించారు. జనసేన పార్టీలో చేరిన వారిలో బగులవాడ మాజీ సర్పంచ్ మజ్జి వెంకట అప్పారావు, పిసినగాడ మాజీ సర్పంచ్ ఎల్లపు వెంకట రమేష్, వెంకుపాలెంకు చెందిన రాపేటి నాగేశ్వరరావు, పలువురు ఉన్నారు.

## కూటమి అభ్యర్థుల విజయానికి సమష్టిగా కృషి చేయాలి.

- వలస నాయకుల ప్రచారాన్ని పట్టించు కోవద్దు అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లండి.
- స్థానిక సంస్థల ఎన్నికల పై పార్టీ క్యాడర్‌కు దిశానిర్దేశం చేసిన మంత్రి సవిత.



**పెనుకొండ, పెన్ సత్తా, అక్టోబర్ 25:** స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి ప్రతి ఒక్కరూ సమన్వయంతో కృషి చేయాలని మంత్రి సవిత పిలుపు నిచ్చారు. పెనుకొండ లోని తెలుగుదేశం పార్టీ క్యాంపు కార్యాలయంలో గోరంట్ల, పరిగి, పెనుకొండ ప్రాంతాలకు చెందిన బూత్ ఇన్‌ఛార్జులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, డీలర్లతో ఆమె సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులకు పలు సూచనలు చేస్తూ, స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ సమష్టిగా పనిచేయాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో ఒక్క పరిశ్రమను కూడా తీసుకురాలేదని, డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ నియామకాలు చేపట్టలేదని విమర్శించారు. కూటమి ప్రభుత్వం యువతకు రాజకీయాల్లో అవకాశాలు కల్పిస్తోందని, కియా పరిశ్రమ రాకతో వేలాది మందికి ఉపాధి అవకాశాలు లభించాయని తెలిపారు. స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరగడంతో వలసలు తగ్గుముఖం పట్టాయని పేర్కొన్నారు. ఇతర నియోజకవర్గాల నుంచి పెనుకొండ వస్తున్న వైసీపీ నాయకులు రాజకీయ లబ్ధి కోసం ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారని మంత్రి విమర్శించారు. అలాంటి ప్రచారాలను పట్టించు కోకుండా, ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాల పై దృష్టి సారించాలని పార్టీ శ్రేణులకు సూచించారు. ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలు, ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. గతంలో వైసీపీకి ఒక్క అవకాశం ఇచ్చిన ప్రజలకు ఆ ప్రభుత్వం తీవ్ర నష్టం కలిగించిందని మంత్రి సవిత విమర్శించారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అభివృద్ధి, ఉపాధి కల్పనకు ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాల్లోనూ కూటమి అభ్యర్థులను గెలిపించేందుకు బూత్ స్థాయి నుంచి పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేక మై, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ ఎన్నికలకు సిద్ధం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## వద్దిపర్రు గ్రామం తెలుగుదేశం మయం.

- వైసీపీ ని వీడి తెలుగుదేశం పార్టీలో చేరిన 25 కుటుంబాలు.
- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.



**కొత్తపేట, పెన్ సత్తా, అక్టోబర్ 25:** ఆత్రేయపురం మండలం వద్దిపర్రు గ్రామంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. వైసీపీ నుండి వీరవల్లి సుబ్రహ్మణ్యం, అనుచరుల 25 కుటుంబాలు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. వారందరికీ కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానంద రావు పసుపు కండువా కప్పి పార్టీ లోకి ఘనంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యానంద రావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అభివృద్ధి, సంక్షేమ పాలనకు ఆకర్షితులై ప్రతి గ్రామం నుండి వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలోకి వలసలు కొనసాగుతున్నాయన్నారు. వద్దిపర్రు గ్రామ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని, పార్టీ లోకి వచ్చిన ప్రతి ఒక్కరికీ సముచిత గౌరవం, ప్రాధాన్యత ఉంటుందన్నారు.

# డిపాజిట్లు కూడా రావనే భయంతో వైసీపీ కుట్రలు.





కూటమి అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించండి.

పెనుకొండలో మున్సిపల్ ఎన్నికల ప్రచారం ప్రారంభించిన మంత్రి సవిత.

**పెనుకొండ, పెన్ సత్తా, అక్టోబర్ 25:** డిపాజిట్లు కూడా రావనే భయంతో వైసీపీ కుట్రలు పడుతోందని మంత్రి సవిత తెలిపారు. సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం లోని పెనుకొండ మున్సిపాలిటీ 1, 2 వ వార్డుల్లో ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని మంత్రి సవిత ప్రారంభించారు. వెంకటరెడ్డిపల్లి, తిమ్మాపురం గ్రామాల్లో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో భాగంగా తొలుత ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రజల వద్దకు వెళ్లి కూటమి అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని కోరారు. మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి త్రివేంద్ర నాయుడు, కౌన్సిలర్ అభ్యర్థులు శోభన్, సప్తగిరి, కొమ్ము వెంకటేష్, హనుమంతులకు మద్దతుగా సైకిల్ గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని మంత్రి సవిత ప్రజలను అభ్యర్థించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన 28 నెలల్లో మున్సిపాలిటీలో కూటమి కౌన్సిల్ లేకపోయినా కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. తల్లికి వందనం పథకం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సదుపాయంతో పాటు సీసీ రోడ్లు, బీటీ రోడ్ల నిర్మాణం వంటి పనులను పూర్తి చేశామని పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. ఎన్నికల్లో డిపాజిట్లు కూడా దక్కవనే భయంతో వైసీపీ కుట్రలకు పాల్పడుతోందని మంత్రి విమర్శించారు. వైసీపీ చేస్తున్న అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని, వాస్తవాలను గమనించి నిర్ణయం తీసుకోవాలని కోరారు. కూటమి అభ్యర్థులకు ప్రజల మద్దతు లభిస్తోందని, అఖండ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. పులివెందుల నుంచి ముఖ్యమంత్రిగా పనిచేసినప్పటికీ తాగునీటి సమస్యను పరిష్కరించ లేకపోయారని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పై మంత్రి సవిత విమర్శలు చేశారు. పులివెందుల పరిధి లోని గ్రామాలకు తాగునీరు అందించిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని ఆమె పేర్కొన్నారు. వైసీపీ లో పెనుకొండ నియోజకవర్గం వలస పక్షులు వస్తూ ఉంటారని వారు కేవలం దోచుకుని దాచుకోవడం మాత్రమే అని ఎద్దేవా చేశారు. వారిని నమ్మాల్సిన అవసరం లేదన్నారు. వెంకటరెడ్డి పల్లి గ్రామానికి స్మశానం దారి కావాలన్నారు వెంటనే దారి కూడా అందజేశామని తెలిపారు. అదే విధంగా ఇటీవల కాలం లోనే ఎంతో మందికి ఇంటి పొజిషన్ పత్రాలు కూడా అందజేశామని తెలిపారు. కూటమి ప్రభుత్వం బలపరిచిన అభ్యర్థులను మరొక్కసారి ఆశీర్వదిస్తూ గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, అభ్యర్థులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



# ఓట్ల లెక్కింపులో ప్రతి దశలోనూ అప్రమత్తంగా వ్యవహరించాలి.





- ఎన్నికల నిబంధనలను తప్పనిసరిగా పాటిస్తూ, పారదర్శకంగా కౌంటింగ్ నిర్వహించాలి.
- కౌంటింగ్ విధివిధానాల పై ఎన్నికల అధికారులకు శిక్షణ.
- జీవీఎంసీ కమిషనర్, అదనపు ఎన్నికల అధికారి కేతన్ గార్గ్.

**విశాఖపట్నం, పెన్ సత్తా, అక్టోబర్ 25:** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ (జీవీఎంసీ) రెండో సాధారణ ఎన్నికలకు సంబంధించి ఓట్ల లెక్కింపు ప్రక్రియను ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా, పూర్తి పారదర్శకతతో, ఎన్నికల సంఘం నిబంధనలు, మార్గదర్శకాలకు అనుగుణంగా నిర్వహించాలని జీవీఎంసీ కమిషనర్, అదనపు ఎన్నికల అధికారి కేతన్ గార్గ్ ఎన్నికల అధికారులను ఆదేశించారు. ఆదివారం విశాఖపట్నం లోని డాక్టర్ లంకపల్లి బుల్లయ్య కళాశాలలో రిటర్నింగ్ అధికారులు (ఆర్ఓ లు), అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు (ఏఆర్ఓలు), సెక్టోరల్ అధికారులు, మాస్టర్ ట్రైనర్లకు నిర్వహించిన ఓట్ల లెక్కింపు శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. జీవీఎంసీ అదనపు కమిషనర్ రమేష్‌తో కలిసి కౌంటింగ్ విధివిధానాలు, అధికారుల బాధ్యతలు, తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తల పై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ కేతన్ గార్గ్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో ఓట్ల లెక్కింపు అత్యంత కీలక మైన ఘట్టమని పేర్కొన్నారు. కౌంటింగ్ విధులు నిర్వహించే ప్రతి అధికారి తనకు కేటాయించిన బాధ్యతల పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ఎన్నికల సంఘం నిర్దేశించిన నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని సూచించారు. ఓట్ల లెక్కింపు ప్రారంభం నుంచి ఫలితాల ప్రకటన వరకు ప్రతి దశలోనూ అప్రమత్తంగా వ్యవహరిస్తూ, ఎలాంటి తప్పిదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కౌంటింగ్ కేంద్రాల్లో అవసర మైన ఏర్పాట్లు, ఓట్ల లెక్కింపు విధానం, లెక్కింపు సమయంలో అనుసరించాల్సిన నియమాలు, లెక్కింపు వివరాల నమోదు తదితర అంశాల పై అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని స్పష్టం చేశారు. ప్రతి దశలో నిర్దేశిత విధానాలను పాటిస్తూ, కౌంటింగ్ ప్రక్రియను సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. సిబ్బందికి సమగ్ర శిక్షణ అందించాలి: మాస్టర్ ట్రైనర్లు తమకు కేటాయించిన జోన్ల పరిధిలో కౌంటింగ్ విధులు నిర్వహించే అధికారులు, సిబ్బందికి సమగ్ర శిక్షణ అందించాలని కమిషనర్ సూచించారు. కౌంటింగ్ సమయంలో ఎదురయ్యే సందేహాలు, సాధ్యమైన సమస్యల పై ముందుగానే అవగాహన కల్పించి, నిబంధనలకు అనుగుణంగా వాటిని పరిష్కరించే విధానాలను వివరించాలని ఆదేశించారు. శిక్షణలో నేర్చుకున్న విధివిధానాలను కౌంటింగ్ సమయంలో తప్పనిసరిగా పాటించాలని, బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ ఓట్ల లెక్కింపు ప్రక్రియ సజావుగా పూర్తయ్యేలా ప్రతి అధికారి సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, సెక్టోరల్ అధికారులు, మాస్టర్ ట్రైనర్లు, ఇతర ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

# అర్ణవ్ తుపాను హెచ్చరికల నేపథ్యంలో సింహాచల దేవస్థానం ముందస్తు అప్రమత్తత.

అధికారులతో ఈవో జల్లేపల్లి వెంకటరావు ఉన్నత స్థాయి సమీక్ష.

**సింహాచలం, పెన్ సత్తా, అక్టోబర్ 25:** బంగాళాఖాతంలో ఏర్పడిన 'అర్ణవ్' తుపాను ప్రభావంతో ఈ నెల 27 నుండి 30 వ తేదీ వరకు గంటకు సుమారు 150 కిలో మీటర్ల వేగంతో పెనుగాలులు, భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో వరాహ లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానం యంత్రాంగం పూర్తిస్థాయిలో అప్రమత్త మైంది. తుపాను ప్రభావాన్ని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూసేందుకు తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తల పై దేవస్థానం కార్యనిర్వహణాధికారి జల్లేపల్లి వెంకటరావు ఆదివారం ఆలయ కార్యాలయంలో వివిధ విభాగాల అధికారులతో అత్యవసర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఇంజనీరింగ్ అధికారులు, సహాయ కార్యనిర్వహణాధికారులు , పర్యవేక్షణ అధికారులు పాల్గొన్నారు.

?ఈ సందర్భంగా ఈవో జల్లేపల్లి వెంకటరావు మాట్లాడుతూ తుపాను ప్రభావం చూపే నాలుగు రోజులు అధికారులు, సిబ్బంది సమన్వయంతో క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటూ అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని ఆదేశించారు. కొండ పై, కొండ దిగువన ఎలాంటి అత్యవసర పరిస్థితి తలెత్తినా తక్షణమే స్పందించేందుకు వీలుగా ప్రత్యేక ఎమర్జెన్సీ బృందాలను రంగం లోకి దించుతున్నట్లు వెల్లడించారు. ?సమీక్షా సమావేశంలో తీసుకున్న కీలక నిర్ణయాలు, ఆదేశాలు:

?నిరంతర పర్యవేక్షణకు కమాండ్ కంట్రోల్ రూమ్: తుపాను పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షించేందుకు, సిబ్బందికి మార్గదర్శకాలు అందించేందుకు కొండపైన ప్రత్యేక 'కమాండ్ కంట్రోల్ రూమ్' ఏర్పాటు చేయాలని ఆదేశించారు.కోల్డ్ స్టోరేజ్ వద్ద అనుకుని ఉన్న గోడ భద్రతను, అన్నప్రసాదం విభాగం -- కోల్డ్ స్టోరేజ్ మధ్య మట్టి పూడ్చివేత ప్రదేశాలను ఇంజనీరింగ్ విభాగం నిశితంగా పరిశీలించాలి. కొండ పైన ఉన్న వివిధ విభాగాల పై కప్పులు (రూఫ్‌లు), దక్షిణ వైపు మెట్ల మార్గం పరిసరాల్లో తగిన రక్షణ చర్యలు చేపట్టాలి. కొండ పై ఎక్కడా వర్షపు నీరు నిల్వ ఉండకుండా మురుగు కాలువలను (డ్రైన్లు) యుద్ధప్రాతిపదికన పూడికతీత తీయించి శుభ్రం చేయించాలి. కొండ పైన, ఘాట్ రోడ్డు మార్గంలో విద్యుత్ తీగలు, రోడ్డు పైకి ప్రమాదకరంగా విస్తరించి ఉన్న చెట్ల కొమ్మలను ముందస్తుగానే కత్తిరించాలి. ఈదురు గాలులకు చెట్లు కూలిపోతే క్షణాల్లో వాటిని తొలగించి రాకపోకలకు అంతరాయం లేకుండా క్లియర్ చేసేందుకు ప్రత్యేక సిబ్బందిని పరికరాలతో సిద్ధంగా ఉంచాలి. తుపాను దృష్ట్యా, స్వామివారి నివేదనకు, నిత్యాన్నప్రసాద విభాగానికి అవసర మైన నిత్యావసర సరుకులు, పప్పుదినుసులు, వంట చెరకు (ఫైర్ వుడ్), గ్యాస్ సిలిండర్లను కనీసం 10 రోజులకు సరిపడా నిల్వలు ముందస్తుగా నిల్వ ఉంచుకోవాలని సంబంధిత పర్యవేక్షకులను ఆదేశించారు. భారీ గాలుల వల్ల విద్యుత్ లైన్లకు అంతరాయం కలిగే ప్రమాదం ఉన్నందున పవర్ లైన్లు, లీకేజీలను తనిఖీ చేయాలి. విద్యుత్ సరఫరా నిలిచినా అంతరాయం లేకుండా జనరేటర్లు నడిపేందుకు సరిపడా డీజిల్ (ఫ్యూయల్) నిల్వలను సిద్ధం చేసుకోవాలి. భక్తులకు తాగునీటి ఎద్దడి రాకుండా రిజర్వాయర్లలో నీటిని పూర్తిస్థాయిలో



నిల్వ ఉంచాలి.తుపాను తీవ్రత ఉన్న సమయంలో భక్తుల ప్రాణరక్షణ దృష్ట్యా కొండపైకి వచ్చే మెట్ల మార్గాన్ని పూర్తిగా బంద్ చేయడం జరుగుతుంది. అదేవిధంగా మెట్ల మార్గంలో కానీ, ్రాజ బిల్డింగ్ మరియు కల్యాణ మండపం గ్రౌండ్ పరిసరాల్లో ఎవరూ ఉండకుండా ఖాళీ చేయించి పటిష్ట బందోబస్తు నిర్వహించాలని సిబ్బందిని ఆదేశించారు. కొండ దిగువన ఉన్న శ్రీ కృష్ణాపురం గోశాలలో గోవులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక రక్షణ చర్యలు చేపట్టాలి. తుపాను రోజులకు సరిపడా పచ్చిమేత, ఎండుగడ్డి, దాణా, సురక్షిత తాగునీరు అందుబాటులో ఉంచాలని సూచించారు.? అత్యవసర సమయాల్లో సేవలందించేందుకు సిబ్బందికి షిఫ్టుల వారీగా ప్రత్యేక డ్యూటీలు కేటాయించాలని, అవసరమైన రవాణా వాహనాలను సిద్ధంగా ఉంచాలని ఎస్టాబ్లిష్‌మెంట్, రవాణా అధికారులకు స్పష్టం చేశారు.

?వాతావరణం అనుకూలించే వరకు భక్తులు దేవస్థాన నిబంధనలకు సహకరించి, అప్రమత్తంగా ఉండాలని ఈవో జల్లేపల్లి వెంకటరావు విజ్ఞప్తి చేశారు.

# సిపిఎం అభ్యర్థి బోద్ధపు శ్రీనివాస రావు ను గెలిపించాలి.




సిపిఎం రాష్ట్ర నాయకులు సీహెచ్ నర్సింగరావు ప్రచారం.

**పరవాడ, పెన్ సత్తా, అక్టోబర్ 25:** జీవీఎంసీ ఎన్నికలలో 106 వ వార్డు సిపిఎం పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బోద్ధపు శ్రీనివాసరావు ను గెలిపించాలని కోరుతూ సిపిఎం రాష్ట్ర నాయకులు సిహెచ్ నర్సింగరావు లంకెలపాలెంలో ప్రచారాన్ని ప్రారంభించారు. ఇంటింటికీ తిరిగి ఓటర్లకు కరపత్రాలు పంపిణీ చేసి సిపిఎం అభ్యర్థులు గెలుపు ప్రాధాన్యతను వివరించారు. ఈ ప్రచారాన్ని ప్రారంభిస్తూ నరసింగరావు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ఫార్మ కాలుష్యం, బొగ్గు లారీల ధూళి సమస్యలు, కార్మికులు, నిర్వాసితులు, స్థానికులు ఉపాధి వంట అనేక సమస్యల పై సిపిఎం ఏళ్ల తరబడి పనిచేస్తుందని ఈ ప్రాంతంలో ప్రతి సమస్యలోనూ పోరాటం నిర్వహించిన అనుభవం సిపిఎం పార్టీకి ఉన్నదన్నారు. ఈ నేపథ్యంలో సిపిఎం అభ్యర్థి ఈ ప్రాంతంలో పోటీ చేస్తున్నారని ఈయన గెలుపు ద్వారా ఈ ప్రాంతంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలతో పాటు ప్రజల సమస్యల పై పోరాటానికి వెన్నుదన్నుగా ఉండేటందుకు గెలిపించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో తెలుగుదేశం కూటమి ప్రభుత్వం కేంద్రం లోని బిజెపి ప్రభుత్వానికి లొంగి ఈ ప్రాంతంలో ఉన్న స్టీల్ ప్లాంట్ అమ్మకానికి, కార్పొరేట్లకు కారు చౌక భూములు అప్పగించడం చేస్తుందని అన్నారు. 99 పైసలకే ఎకరా భూమిని కార్పొరేట్లకు కట్టబెడుతుందని అన్నారు. మరోవైపు నిత్యవసర వస్తువులు ధరలు విపరీతంగా పెరిగి సామాన్యులు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని అన్నారు. బియ్యం ధర కిలో 100 చేరిందని, ఉప్పులు, పప్పులు, నూనెలు ధరలు విపరీతంగా మండిపోతున్న తెలుగుదేశం ప్రభుత్వాన్ని కనీసంగా చీమకుట్టినట్లైనా లేదన్నారు. మరోవైపు కార్మికుల కూలీల నిజ వేత్తనాలు తీవ్రంగా పడిపోయాయని అన్నారు ఈ నేపథ్యంలో కూటమిని ఓడించాలని పిలుపునిచ్చారు. ప్రజలు తరపున నిలబడి నికరంగా పోరాడుతున్న సిపిఎం పార్టీ అభ్యర్థిని గెలిపించి కౌన్సిల్ కు పంపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి జి కోటేశ్వరావు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో సమస్యల పై అనుభవం, అవగాహన కలిగిన కార్మిక నాయకుడిగా పనిచేస్తున్న బొద్దపు శ్రీనివాసరావును అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సభకు సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు గనిసెట్టి సత్యనారాయణ అధ్యక్షత వహించగా అభ్యర్థి బొదపు శ్రీనివాసరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వీవీ శ్రీనివాసరావు, నజీర్ , అప్పికొండ గోవిందా, రమణ, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో నమ్మకానికి.. అమ్మకానికి మధ్య పోరాటం.



చంద్రబాబు ది "సేల్ వైజాగ్".. వైయస్ జగన్ ది "సేవ్ వైజాగ్".
వైయస్ఆర్‌సీపీ నేతల స్పష్టీకరణ.

**విశాఖపట్నం, పెన్ సత్తా, అక్టోబర్ 25**: వైజాగ్ లోని వైయస్ఆర్‌సీపీ కార్యాలయంలో మాజీ మంత్రులు కురసాల కన్నబాబు, గుడివాడ అమర్నాథ్, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, వైయస్ఆర్‌సీపీ విశాఖ జిల్లా అధ్యక్షుడు కే.కే.రాజు లు పత్రికా సమావేశంలో మాట్లాడారు. అనంతరం స్థానిక ఎన్నికల నేపథ్యంలో రూపొందించిన "సేవ్ వైజాగ్" పోస్టర్‌ను వైయస్ఆర్‌సీపీ నేతలు ఆవిష్కరించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో నమ్మకానికి.. అమ్మకానికి మధ్య పోరాటం జరుగుతోందని వైయస్ఆర్‌సీపీ నేతలు స్పష్టం చేశారు. విశాఖపట్నం భూములు, పర్యావరణం, ప్రజల హక్కులు, నగర భవిష్యత్తును కాపాడటమే లక్ష్యంగా మున్సిపల్ ఎన్నికల్లో "సేవ్ వైజాగ్" నినాదంతో వైయస్ఆర్‌సీపీ ముందుకు సాగుతున్నట్లు వెల్లడించారు. చంద్రబాబు ది "సేల్ వైజాగ్" విధానమైతే, వైయస్ జగన్ ది "సేవ్ వైజాగ్" సంకల్పమని వైయస్ఆర్‌సీపీ రీజినల్ కో-ఆర్డినేటర్లు, మాజీ మంత్రులు కురసాల కన్నబాబు, గుడివాడ అమర్నాథ్, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, వైయస్ఆర్‌సీపీ విశాఖ జిల్లా అధ్యక్షుడు కే.కే.రాజు పేర్కొన్నారు. విశాఖను కార్పొరేట్లకు అమ్మేస్తున్నారు అని కురసాల కన్నబాబు మాజీ మంత్రి ఆరోపించారు. రెండున్నరేళ్లలో విశాఖకు చంద్రబాబు చేసిందేమిటి?, యోగా డేలు, సమ్మిట్లు, ఫోటోషూట్ల పేరుతో ప్రచారం చేసుకోవడం తప్ప ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి ఏది?, పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వకుండా వేలాది ఎకరాలను కార్పొరేట్లకు కట్టబెడుతున్నారు. ఎకరం 99 పైసలకే విలువైన భూములిచ్చే విధానంతో విశాఖను 'సేల్ వైజాగ్'గా మార్చేశారు. తాగునీటి ఎద్దడి, మౌలిక వసతుల కొరతతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నా పట్టించుకోవడం లేదు. భోగాపురం విమానాశ్రయ పనులు, పోలవరం కాలువల ద్వారా వచ్చిన నీటి విషయంలో కూడా గతంలో జరిగిన పనులకు చంద్రబాబు తన ఘనతగా ప్రచారం చేసుకుంటున్నారు. రుషికొండ పేరుతో పర్యావరణంపై మాట్లాడినవారే ఇప్పుడు విశాఖలో కొండలను తవ్వేస్తున్నారు. నకిలీ నామినేషన్లతో ఎన్నికల వ్యవస్థను దెబ్బతీస్తున్నారు: స్థానిక సంస్థల ఎన్నికల్లో నామినేషన్లు అడ్డుకున్న వ్యవహారం పై కోర్టులు ప్రశ్నించడంతో వైయస్ఆర్‌సీపీ పేరుతో నకిలీ నామినేషన్లు వేయించే కుట్రకు కూటమి నేతలు తెరతీశారు. టీడీపీ కండువాలతో వచ్చి వైయస్ఆర్‌సీపీ తరపున నామినేషన్లు వేసి, తర్వాత ఉపసంహరించుకోవడం ద్వారా ఎన్నికల వ్యవస్థను భ్రష్టు పట్టించే ప్రయత్నం చేస్తున్నారు. నామినేషన్ల అడ్డంకులు, నాయకుల గృహ నిర్బంధాలు, పోలీసు వ్యవస్థ దుర్వినియోగం ప్రజాస్వామ్యానికి విఘాతం. నిత్యావసర ధరలు పెరిగి ప్రజలు ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వం అసలు సమస్యల నుంచి దృష్టి మళ్లించేందుకు ప్రయత్నిస్తోంది. విశాఖ భూములు, పర్యావరణం, ప్రజల భవిష్యత్తును కాపాడేందుకే వైయస్ఆర్‌సీపీ 'సేవ్ వైజాగ్' పోరాటం. విశాఖ మేయర్ అభ్యర్థి వరుదు కళ్యాణితో పాటు పార్టీ అభ్యర్థులందరినీ గెలిపించి విశాఖను కాపాడుకోవాలి అని కురసాల కన్నబాబు విశాఖ నగర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. విశాఖ భవిష్యత్తుకు "బ్లూ వైజాగ్" లక్ష్యం గుడివాడ అమర్నాథ్, మాజీ మంత్రి: విశాఖ మేయర్ అభ్యర్థి వరుదు కళ్యాణి నాయకత్వంలో 'బ్లూ వైజాగ్' నినాదంతో బీచ్‌ల అభివృద్ధి, పర్యాటక రంగానికి ప్రోత్సాహం, పారిశుధ్యం, ప్రజారోగ్యం, తాగునీరు, రహదారులు, పార్కులు, క్రీడా సముదాయాలు, పర్యావరణ పరి రక్షణకు ప్రాధాన్యం ఇస్తాం. జగన్ మోహన్ రెడ్డి గతంలో ప్రతిపాదించిన లక్ష కోట్ల రూపాయల 'విజన్ విశాఖ' ప్రణాళికను మా స్థానిక మేనిఫెస్టోకు ప్రాతిపదికగా తీసుకుంటాం. విశాఖను భూముల అమ్మకాలకు కేంద్రంగా మార్చే కూటమి విధానానికి వ్యతిరేకంగా 'సేవ్ వైజాగ్' నినాదంతో పోరాడతాం. పెన్షన్లు, రేషన్ కార్డులు తొలగిస్తామంటూ బెదిరించినా వైయస్ఆర్‌సీపీ శ్రేణులు వెనక్కి తగ్గవు. జగన్ విశ్వసనీయతకు, చంద్రబాబు వెన్నుపోటు రాజకీయాలకు మధ్య జరుగుతున్న ఈ ఎన్నికల్లో వరుదు కళ్యాణితో పాటు వైయస్ఆర్‌సీపీ అభ్యర్థులందరినీ ఫ్యాన్ గుర్తు పై ఓటేసి గెలిపించాలన్నారు. విశాఖలో భూముల కోసమే కూటమి తాపత్రయం: కేకే రాజు, వైయస్ఆర్‌సీపీ విశాఖ జిల్లా అధ్యక్షుడు. విశాఖ కార్పొరేషన్ ఎన్నికల్లో ప్రజాస్వామ్యానికి, అధికార దర్పానికి మధ్య పోటీ జరుగుతోంది. గీతం యూనివర్సిటీకి చెందిన రూ. 5,000 కోట్ల విలువైన 55 ఎకరాల భూముల వ్యవహారంలో గతంలో వైయస్ఆర్‌సీపీ మేయర్‌ను దించేందుకు ప్రయత్నించిన కూటమి నాయకులు, ఇప్పుడు తమ ప్రయోజనాల కోసం వందల కోట్ల ధన ప్రవాహంతో పాటు వైయస్ఆర్‌సీపీ అభ్యర్థులను బెదిరిస్తున్నారు. వ్యాపారాలు చేసుకోనివ్వమని, ఉపసంహరించుకుంటే ఆర్థిక సహాయం చేస్తామని కార్పొరేటర్ అభ్యర్థులపై ఒత్తిడి తెస్తున్నారు. విశాఖ అభివృద్ధిని నిర్లక్ష్యం చేస్తూ, తాగునీటి సమస్యను పరిష్కరించలేని ప్రభుత్వం నగర భూములను మాత్రం కారుచౌకగా కట్టబెడుతోంది. ప్రజల పక్షాన పోరాడే వరుదు కళ్యాణిని మేయర్‌గా, వైయస్ఆర్‌సీపీ కార్పొరేటర్ అభ్యర్థులను ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించి విశాఖ భవిష్యత్తును కాపాడాలన్నారు. విశాఖ విధ్వంసానికి వ్యతిరేకంగా ప్రజల తీర్పు కావాలి వరుదు కళ్యాణి, ఎమ్మెల్సీ, విశాఖ మేయర్ అభ్యర్థి. కూటమి నాయకులు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా విశాఖను విధ్వంసం చేస్తున్నారు. గత ఆరు నెలలుగా తీవ్ర తాగునీటి ఎద్దడి, సింహాద్రి అప్పన్న కొండ పై పర్యావరణ విధ్వంసం, విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ముప్పు ప్రజలను ఆందోళనకు గురిచేస్తున్నాయి. పేదల బడ్డీలను, చిన్న ఇళ్లను తొలగిస్తున్న ప్రభుత్వం రూ. 5,000 కోట్ల విలువైన భూముల వ్యవహారం పై మాత్రం చర్యలు తీసుకోవడం లేదు. ధరల నియంత్రణ లోనూ ప్రభుత్వం విఫల మైంది. వైయస్ జగన్ మోహన్ రెడ్డి హయాంలో విశాఖను విశ్వనగరంగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించారు. ప్రజలు విజ్ఞతతో ఆలోచించి, ఫ్యాన్ గుర్తు పై ఓటేసి నన్ను మేయర్‌గా, అన్ని డివిజన్ల వైయస్ఆర్‌సీపీ అభ్యర్థులను కార్పొరేటర్లుగా గెలిపించి ప్రజా సమస్యల పరిష్కారానికి అవకాశం కల్పించాలి అని వరుదు కళ్యాణి ఓటర్లను అభ్యర్థించారు. ఈ సమావేశం లో సమన్వయ కర్తలు మళ్ళ విజయ ప్రసాద్ , అన్నంరెడ్డి అదీప్ రాజ్, తిప్పల శ్రీనివాస్ దేవన్ రెడ్డి, మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు, మాజీ శాసన సభ్యులు తిప్పల నాగి రెడ్డి, తైనాలా విజయకుమార్, మాజీ మేయర్ గొల్ల గాని హరి వెంకట్ కుమారి, పార్టీ నాయకులు కోలా గురువులు, ఫరూక్, పీలా వెంకటలక్ష్మి, జాన్ వెస్లీ, కిరణ్ రాజు, మంత్రి రాజశేఖర్, జీవి రవి రాజు, జీలకర్ర నాగేంద్ర, ద్రోణంరాజు శ్రీవాత్సవ , అంబటి శైలేష్ , అల్లంపల్లి రాజాబాబు , గరికన గౌరీ, ఎల్లపు రఘురాం, తుల్లి చంద్రశేఖర్ యాదవ్ , పాల్ విక్టర్, అప్పారావు, ఎండి షరీఫ్ పాల్గొన్నారు.

# విశాఖ తూర్పులో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ లోకి భారీ చేరికలు.



మాజీ టీడీపీ నేత తెడ్డు రాజు ఆధ్వర్యంలో కార్యకర్తల చేరిక.

**విశాఖపట్నం, పెన్ సత్తా, అక్టోబర్ 25:** విశాఖపట్నం తూర్పు నియోజకవర్గ పరిధి లోని జాలరిపేట 23 వ వార్డులో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి చేరికల కార్యక్రమం జరిగింది. కార్పొరేటర్ అభ్యర్థి కారి శ్రీలక్ష్మి ఆధ్వర్యంలో మాజీ టీడీపీ నేత తెడ్డు రాజు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయనతో పాటు సుమారు 150 మంది పార్టీ కార్యకర్తలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పుకొని పార్టీలో చేరడం ఈ కార్యక్రమంలో ప్రధాన ఆకర్షణగా నిలిచింది. పార్టీ రీజినల్ కో ఆర్డినేటర్లు, మాజీ మంత్రులు కురసాల కన్నబాబు, గుడివాడ అమర్‌నాథ్, జిల్లా పార్టీ అధ్యక్షులు కెకె రాజు, విశాఖ తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త మొల్లి అప్పారావు సమక్షంలో తెడ్డు రాజు పార్టీ కండువా కప్పుకొని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు ఆయనకు స్వాగతం పలికారు. జాలరిపేట 23 వ వార్డులో జరిగిన ఈ చేరికల కార్యక్రమం ద్వారా తెడ్డు రాజుతో పాటు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పార్టీలో చేరడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ అభ్యర్థి కారి శ్రీలక్ష్మి నాయకత్వం వహించగా, పార్టీ ముఖ్య నాయకులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ నాయకుల సమక్షంలో తెడ్డు రాజుతో పాటు సుమారు 150 మంది కార్యకర్తలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. స్థానికంగా పార్టీ కార్యక్రమాలను మరింత విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని ఈ కార్యక్రమం సందర్భంగా నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెడ్డు పోలరావు, వడమొద్దుల తేజ, తెడ్డు శ్రీను, రామోలు పోలరాజు, ఒలిశెట్టి బుజ్జి, రామోలు నూకరాజు, తెడ్డు నలమరాజు, తెడ్డు సురేష్, తెడ్డు పోలరాజు తదితరులు పాల్గొన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో జరిగింది.

# 109 వ డివిజన్‌లో వైసీపీ నుంచి జనసేన లోకి కార్యకర్తల చేరిక.







**అనకాపల్లి, పెన్ సత్తా, అక్టోబర్ 25:** జీవీఎంసీ స్థానిక ఎన్నికల నేపథ్యంలో అనకాపల్లి 109 వ డివిజన్ రామనాయుడు కాలనీకి చెందిన సుమారు 200 మంది వైసీపీ కార్యకర్తలు ప్రముఖ వైద్యులు, మాజీ వైసీపీ నాయకుడు బొడ్డేడ లక్ష్మీనరసింహ ఆధ్వర్యంలో జనసేన పార్టీలో చేరారు. అనకాపల్లి జనసేన పార్టీ ఇన్‌చార్జి భీమరశెట్టి రామ్కీ సమక్షంలో, సినీ నటుడు హైపర్ ఆది చేతుల మీదుగా వీరు పార్టీ కండువాలు కప్పుకున్నారు. ఈ సందర్భంగా రామ్కీ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలతో పాటు, అనకాపల్లి అభివృద్ధికి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ చేస్తున్న కృషికి ఆకర్షితులై పలువురు జనసేనలో చేరుతున్నారని తెలిపారు. సినీ నటుడు హైపర్ ఆది మాట్లాడుతూ 2024 ఎన్నికల సమయంలో పిఠాపురం తర్వాత తాను ప్రచారం చేసిన అనకాపల్లి నియోజకవర్గంలో కొణతాల రామకృష్ణ నాయకత్వంలో జరుగుతున్న అభివృద్ధి గురించి ప్రజలు ప్రస్తావిస్తున్నారని అన్నారు. రాష్ట్రంతో పాటు అనకాపల్లి అభివృద్ధి చెందేందుకు కూటమి ప్రభుత్వం చేస్తున్న కృషిని ప్రజలు గుర్తిస్తున్నారని తెలిపారు. బొడ్డేడ లక్ష్మీనరసింహ మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వ విధానాల పై విమర్శలు చేశారు. కొణతాల రామకృష్ణ నాయకత్వంలో, జనసేన పార్టీ ఇన్‌చార్జి రామ్కీ సారథ్యంలో అనకాపల్లిలో జనసేన, కూటమి బలోపేతానికి కృషి చేస్తానని చెప్పారు. రానున్న జీవీఎంసీ ఎన్నికల్లో 19 వ డివిజన్‌లో పోటీ చేస్తున్న టీడీపీ, బీజేపీ బలపరిచిన జనసేన అభ్యర్థి బుద్ధ జ్యోతి శ్రీనివాస్ కు మద్దతుగా పనిచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నూకాంబిక అమ్మవారి దేవస్థానం మాజీ చైర్మన్ కొణతాల మురళీకృష్ణ, 109 వ డివిజన్ జనసేన నాయకుడు కాండ్రేగుల శ్రీరామ్, రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ విల్లూరి హరికృష్ణతో పాటు పలువురు జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# యువనాయకుడు కాండ్రేగుల చందు తెలుగుదేశం పార్టీలో చేరిక.

- చందు చేరికతో మునగపాకలో టీడీపీ మరింత బలోపేతం.
- స్థానిక సంస్థల ఎన్నికల పరిశీలకులుగా చందు నియామకం.



**మునగపాక, పెన్ సత్తా, అక్టోబర్ 25:** మండలం లోని నాగులాపల్లి గ్రామానికి చెందిన ప్రజాదరణ కలిగిన యువనాయకుడు కాండ్రేగుల చందు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఆంధ్రప్రదేశ్ రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్, యలమంచిలి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి ప్రగడ నాగేశ్వర రావు సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రగడ మాట్లాడుతు కాండ్రేగుల చందు తెలుగుదేశం పార్టీలో చేరడంతో మునగపాక మండలంలో పార్టీ మరింత బలోపేతం కానుందని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు. యువతను, ప్రజలను సమన్వయం చేసుకుంటూ పార్టీ అభివృద్ధికి చందు కీలకంగా వ్యవహరిస్తారని వారు విశ్వాసం వ్యక్తం చేశారు.

చందు లోని నాయకత్వ లక్షణాలు, సామర్థ్యాన్ని గుర్తించిన ప్రగడ నాగేశ్వర రావు, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో యలమంచిలి మున్సిపాలిటీ, మునగపాక మండలాలకు ఎన్నికల పరిశీలకులుగా చందు ను నియమించారు. పార్టీలో చేరిన వెంటనే ఆయనకు ఈ బాధ్యతలు అప్పగించడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ సందర్భంగా కాండ్రేగుల చందు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆశయాలు, సిద్ధాంతాలకు అనుగుణంగా పనిచేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. నాయకులు తన పై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ప్రజలకు అందుబాటులో ఉంటానని, పార్టీ అభివృద్ధి కోసం అంకితభావంతో పనిచేస్తానని పేర్కొన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయానికి తన వంతు కృషి చేస్తానని స్పష్టం చేశారు. కాండ్రేగుల చందు చేరికతో నాగులపల్లి గ్రామంతో పాటు మునగపాక మండలంలో తెలుగుదేశం పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహం నెలకొంది. ఈ కార్యక్రమంలో మునగపాక మండల టీడీపీ అధ్యక్షులు పెంటకోట విజయ, రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ భీమరశెట్టి శ్రీనివాస రావు, జిల్లా తెలుగు మహిళ అధ్యక్షురాలు ఆడారి మంజు, మద్దాల దొరంనాయుడు, ఆడారి సత్యనారాయణ, వాసు, దాడి శివ, సురిశెట్టి అప్పలనాయుడు తదితర నాయకులు పాల్గొన్నారు.

# అర్నాబ్ తుఫాను నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.



**ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలకు తుఫాను తీవ్రతను బట్టి సెలవులు ప్రకటించబడును.**

**లో తట్టు, తీర ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలి.**

**ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్ బృందాలు అప్రమత్తంగా ఉండాలి జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్.**

**అనకాపల్లి, పెన్ సత్తా, అక్టోబర్ 25:** రాబోయే మూడు రోజుల్లో అర్నాబ్ తుఫాను ప్రభావం నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ సూచించారు. అక్టోబర్ 26 నుంచి తుఫాను ప్రభావంతో భారీ వర్షాలు, బలమైన గాలులు సంభవించే అవకాశం ఉన్నందున ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ మేరకు ఆదివారం మధ్యాహ్నం వివిధ శాఖల జిల్లా అధికారులతో వెబ్ఎక్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించి, తీసుకోవాల్సిన చర్యల పై దిశానిర్దేశం చేశారు. లో తట్టు, తీర ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలి అన్నారు. మండలాల పరిధి లోని లోతట్టు ప్రాంతాలు, తీర ప్రాంతాల్లో నివసించే ప్రజలను అక్టోబర్ 26 వ తేదీ సాయంత్రం లోగా గుర్తించి, అవసర మైన చోట్ల సురక్షిత ప్రాంతాలకు తరలించాలని కలెక్టర్ ఆదేశించారు. తరలించిన ప్రజలకు తాగునీరు, భోజనం, అవసర మైన వసతులు కల్పించాలన్నారు. కిడ్నీ వ్యాధిగ్రస్తులు సహా దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి అవసర మైన మందులు ముందుగానే అందుబాటులో ఉంచాలని సూచించారు. తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలను అప్రమత్తం చేయడానికి అవసర మైన చర్యలు చేపట్టాలని, సహాయక శిబిరాల్లో తగిన మౌలిక సదుపాయాలు కల్పించాలని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు అధికారుల సూచనలు పాటించాలని, వదంతులను నమ్మవద్దని సూచించారు. పాఠశాలలకు మూడు రోజులు సెలవులు. తుఫాను ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని జిల్లా లోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలకు తుఫాను తీవ్రతను బట్టి సెలవులు ప్రకటించబడును అని కలెక్టర్ తెలిపారు. వసతి గృహాల్లోని విద్యార్థులకు వేడి తాగునీరు, నాణ్యమైన భోజనం అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. తుఫాను సమయంలో విద్యార్థుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, హాస్టళ్లలో అవసరమైన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విద్యుత్, కమ్యూనికేషన్ వ్యవస్థలు నిరంతరం పనిచేయాలి. తుఫాను సమయంలో మొబైల్ ఫోన్ టవర్లు నిరంతరం పనిచేసేలా చర్యలు తీసుకోవాలని, విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడితే ప్రత్యామ్నాయంగా జనరేటర్లను సిద్ధంగా ఉంచాలని కలెక్టర్ ఆదేశించారు. అత్యవసర సేవలకు విద్యుత్, సమాచార వ్యవస్థలు అందుబాటులో ఉండేలా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలన్నారు. అక్టోబర్ 26 వ తేదీ నుంచి కలెక్టరేట్‌లో 24 గంటల పాటు కంట్రోల్ రూమ్ పనిచేసేలా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. డివిజన్ స్థాయిలో ఆర్డీవో కార్యాలయాల్లో, మండల స్థాయిలో మండల కార్యాలయాల్లో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అత్యవసర సమాచారం అందిన వెంటనే స్పందించేలా సిబ్బందిని అందుబాటులో ఉంచాలన్నారు. అధికారులు ప్రధాన కార్యాలయాల్లో అందుబాటులో ఉండాలి. తుఫాను పరిస్థితులు సాధారణ స్థితికి చేరుకునే వరకు మండల రెవెన్యూ అధికారులు (తహసీల్దార్లు), ఎంపీడీవోలు తమ ప్రధాన కార్యాలయాల్లోనే అందుబాటులో ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల దృష్ట్యా సంబంధిత అధికారులకు సెలవులు మంజూరు చేయబోమని స్పష్టం చేశారు. అగ్నిమాపక బృందాలను సిద్ధంగా ఉంచాలని, ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్ బృందాలు అప్రమత్తంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మత్స్యకారులు సముద్రంలో చేపల వేటకు వెళ్లకుండా అధికారులు తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వైద్య సేవలకు అంతరాయం కలగకుండా చర్యలు. వైద్య ఆరోగ్య శాఖ అధికారులు అత్యవసర మందులు, ఇంజక్షన్లు, ఇతర వైద్య సామగ్రిని ముందుగానే సిద్ధంగా ఉంచుకోవాలని కలెక్టర్ సూచించారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో అవసర మైన వైద్య సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. అధిక ప్రమాద గర్భిణులను ముందుగానే గుర్తించి, అవసరాన్ని బట్టి సమీపం లోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు లేదా తగిన వైద్య సదుపాయాలున్న ఆసుపత్రులకు తరలించాలని సూచించారు. అత్యవసర వైద్య సేవలు నిరంతరం అందుబాటులో ఉండేలా వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ప్రజలు తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు: తుఫాను ప్రభావం ఉన్న సమయంలో ప్రజలు అనవసరంగా బయటకు రావద్దని, అధికారుల సూచనలు పాటించాలని కలెక్టర్ సూచించారు. బలమైన గాలులు వీచే సమయంలో చెట్లు, విద్యుత్ స్తంభాలు, హోర్డింగుల సమీపంలో ఉండకూడదన్నారు. విద్యుత్ తీగలు తెగిపడినట్లు కనిపిస్తే వాటిని తాకకుండా సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. లో తట్టు ప్రాంతాలు, నీరు నిలిచే రహదారులు, వరద ప్రవాహం ఉండే వాగులు దాటే ప్రయత్నం చేయవద్దన్నారు. అత్యవసర వస్తువులు, తాగునీరు, మందులు, టార్చ్‌లైట్, మొబైల్ ఫోన్ ఛార్జింగ్ వంటి అవసరాలను ముందుగానే సిద్ధం చేసుకోవాలని తెలిపారు. మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లకూడదని, తీర ప్రాంత ప్రజలు వాతావరణ హెచ్చరికలను నిరంతరం గమనించాలని సూచించారు. జిల్లా లోని అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ, ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ విజయ కృష్ణన్ స్పష్టం చేశారు. ఈ వెబ్ఎక్స్ సమీక్ష సమావేశంలో జిల్లాకు చెందిన వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పరవాడ బీసీ కాలనీలో వై.సి.పి ఎన్నికల ప్రచార శంఖారావం.

**ఫ్యాన్ గుర్తు పై ఓటేసి వై.సి.పి అభ్యర్థులను గెలిపించండి పయిల శ్రీనివాసరావు.**

**పరవాడ, పెన్ సత్తా, అక్టోబర్ 25:** గ్రామ పరిధి లోని బీసీ కాలనీలో వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారాన్ని ఆదివారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి పయిల శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరై, పార్టీ అభ్యర్థులను పరిచయం చేస్తూ ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా పరవాడ ఎంపీటీసీ-1 అభ్యర్థి వర్రీ లక్ష్మి, ఎంపీటీసీ-2 అభ్యర్థి పయిల సన్యాసమ్మ, జడ్పీటీసీ అభ్యర్థి బంధం దేవి లను బీసీ కాలనీ ప్రజలకు పరిచయం చేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అభ్యర్థులకు ప్రజల ఆశీస్సులు అందించి, మద్దతు తెలపాలని కోరారు. అనంతరం పయిల శ్రీనివాస రావు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో కుల, మత, రాజకీయ విభేదాలకు తావులేకుండా అర్హులైన పేద కుటుంబాలకు వివిధ సంక్షేమ పథకాలు అందించిన విషయాన్ని గుర్తుచేశారు. వాలంటీర్ల వ్యవస్థ ద్వారా ప్రభుత్వ సేవలు, పింఛన్లు, సంక్షేమ పథకాలకు సంబంధించిన సేవలను ప్రజల ఇంటి గడప వద్దకే చేర్చిన విధానాన్ని వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ప్రభుత్వ సేవలు చేరువ కావడంలో వాలంటీర్లు కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. పరవాడ బీసీ కాలనీలో ఎన్నో ఏళ్లుగా అసంపూర్తిగా ఉండిపోయిన వినాయకుడి ఆలయాన్ని పూర్తి చేయించిన విషయాన్ని ఈ సందర్భంగా కాలనీవాసులకు గుర్తుచేశారు. గతంలో పరవాడ ఎంపీపీగా పయిల వెంకట పద్మ లక్ష్మీ శ్రీనివాసరావు ఉన్న సమయంలో మండల పరిషత్ నిధుల నుంచి సుమారు రూ.9 లక్షలు వెచ్చించి వినాయకుడి గుడి నిర్మాణ పనులను పూర్తి చేయించినట్లు వివరించారు. కాలనీలో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలకు తెలియజేస్తూ, భవిష్యత్తులోనూ ప్రజల అవసరాలకు అనుగుణంగా పనిచేస్తామని తెలిపారు. బీసీ కాలనీలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంతో పాటు, అవసర మైన మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామని నాయకులు హామీ ఇచ్చారు. కాలనీ అభివృద్ధికి సంబంధించిన సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి ముందుండి పనిచేస్తామని భరోసా ఇచ్చారు. రేపు నాడు జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పరవాడ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి ఎంపీటీసీ అభ్యర్థులు వర్రీ లక్ష్మి, పయిల సన్యాసమ్మ,



జడ్పీటీసీ అభ్యర్థి బంధం దేవి లను భారీ మెజారిటీతో గెలిపించాలని పయిల శ్రీనివాసరావు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి చుక్క రాము నాయుడు, తాజా మాజీ వైస్ ఎంపీపీ బంధం నాగేశ్వర రావు, మండల ప్రధాన కార్యదర్శి పయిల రాధ కృష్ణ, మాజీ వార్డు మెంబెర్లు పోతల అప్పల నాయుడు, గండి ఈశ్వర రావు, పయిల హరీష్, పయిల అప్పల నాయుడు సత్యవేని, గెడ్డం రామారావు, వై.సి.పి నాయకులు పాసిల దివ్య, పయిల అప్పారావు, వర్రీ చిన్నోడు, చుక్క రవి, గొల్లి రమేష్, చిరికి శ్రీనివాసరావు, చీపురుపల్లి శ్రీనివాసరావు, పయిల అప్పారావు, వర్రీ హరి, బి.సి కాలనీ యూత్ సభ్యులు,ప్రజలు , వై.సి.పి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# 35వ వార్డు అభివృద్ధికి మీ ఓటు ఎంతో అవసరం



**వైఎస్సార్‌సీపీ అభ్యర్థి కోటిరెడ్డి బాలిరెడ్డి**

**ధర్మవరం,అక్టోబర్ 25 (పెన్ సత్తా)** ధర్మవరం మున్సిపాలిటీలోని 35వ వార్డు సమస్యల పరిష్కారానికి,వార్డు సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తానని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోటిరెడ్డి బాలిరెడ్డి తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా వార్డులోని ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ,వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలతో మమేకమవుతూ తనకు మద్దతు ఇవ్వాలని ఓటర్లను అభ్యర్థించారు.

ఈ సందర్భంగా కోటిరెడ్డి బాలిరెడ్డి మాట్లాడుతూ, గతంలో ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో 35వ వార్డు ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. మరోసారి వైఎస్సార్‌సీపీకి అవకాశం కల్పిస్తే వార్డును మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని స్పష్టం చేశారు.వార్డు ప్రజలు తనను తమ ఇంటి బిడ్డగా భావించి ఆశీర్వదించాలని కోరారు.

**ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించండి**

వార్డు అభివృద్ధి కోసం ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని కోటిరెడ్డి బాలిరెడ్డి విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి కాచర్ల ఆంజనేయులును కూడా అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు.ఈ ప్రచార కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

## ఎంపీటీసీ అభ్యర్థి కందర్ప రమణమూర్తి ప్రచారం ప్రారంభం



**చోడవరం, అక్టోబర్25( పెన్ సత్తా )** స్థానిక ఎంపీటీసీ 4 అభ్యర్థి బిజెపి సీనియర్ నాయకులు రమణమూర్తి ఆదివారం విస్తృతంగా ప్రచారం చేశారు. చోడవరంలోని వాకర్స్ క్లబ్ తదితర ప్రాంతాల్లో తన అనుచరులతో వెళ్లి ఓటర్లను కమలం గుర్తుకు ఓటు వేసి తనని గెలిపిస్తే అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు. వాకర్స్ క్లబ్ అధ్యక్షులు ఓ.రాంబాబును, ప్రముఖ సాహిత్య వేత్త, విశ్రాంతి గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ పి.రాజశేఖర్, రిటైర్డ్ హెచ్ఎం టీవీ రమణ తదితరులను రమణమూర్తి ఓట్లు అడిగారు.

## వైసిపి అభ్యర్థులు ఖరారు.... నేడు బి ఫారాలు పంపిణీ





**చోడవరం, పెన్ సత్తా,అక్టోబర్ 25:** స్థానిక ఎన్నికల్లో ఎంపీటీసీ జడ్పిటిసి స్థానాలకు చోడవరం మండలం నుండి పోటీ చేయడానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఖరారు చేసింది. స్థానిక వైసిపి కార్యాలయంలో మాజీమంత్రి, నియోజకవర్గం ఇన్చార్జి గుడివాడ అమర్నాథ్ ఎంపిక చేసిన అభ్యర్థులకు బి ఫారాలు ఇవ్వనున్నారు. చోడవరం మండలం వైసిపి జడ్పిటిసి అభ్యర్థిగా నర్సాపురం గ్రామానికి చెందిన డి.వి.ఆర్ ( దొడ్డి వెంకటరావు ) ను, ఎంపీపీ అభ్యర్థిగా గన్నవరం గ్రామానికి చెందిన డీ.సీ.ఎం.ఎస్ మాజీ చైర్మన్ పల్లా నర్సింగరావు ను ఖరారు చేసింది. అలాగే చోడవరం పట్టణంలో 8 ఎంపీటీసీ సిగ్మెంట్లు ఉండగా వాటిలో ఎంపీటీసీ 1 కు గూనూరు రాజేష్ ( రాజు ), ఎంపీటీసీ 3కి బొగ్గు శ్యామల, ఎంపీటీసీ 4 కు కందర్ప గౌరీ శంకర్, ఎంపీటీసీ 5 కు రోహిత్ కుమార్, ఎంపీటీసీ 6 కు తలారి సత్యనారాయణ, ఎంపీటీసీ 7 కు బలిరెడ్డి నాగమణి, ఎంపీటీసీ 8 కు గుడ్ల చినరాజా లను వైసిపి నాయకులు ఎంపిక చేశారని తెలిసింది. మండలంలో 25 ఎంపీటీసీ స్థానాలు ఉండగా మిగిలిన సిగ్మెంట్లుకు కూడా అభ్యర్థులను ఖరారు చేశారు. సోమవారం ఉదయం పూర్తిస్థాయిలో వెల్లడించి పోటీ చేసే అభ్యర్థులకు గుడివాడ అమర్నాథ్ బి ఫారాలు అందజేస్తారు. ఇక కూటమి నుండి అభ్యర్థుల ఎంపిక కొలిక్కి రాకపోవడంతో ఆశావాహులు నాయకులు చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు.

## ధర్మవరం 47వ వార్డులో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి కడప పద్మావతి ముమ్మర ప్రచారం

**ఫ్యాన్ గుర్తుకు ఓటేసి కడప పద్మావతిని అఖండ మెజారిటీతో గెలిపించండి -- మాజీ కౌన్సిలర్ కడప రంగస్వామి విజ్ఞప్తి**

**నేతన్న నేస్తం, పింఛన్లు,ఇంటి స్థలాలతో పేదలకు అండగా నిలిచాం -- ప్రచారంలో కడప రంగస్వామి**





**ధర్మవరం,అక్టోబర్ 25 (పెన్ సత్తా)** శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం మున్సిపాలిటీ పరిధిలోని 47వ వార్డులో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడప పద్మావతి ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు. వార్డులో ఇంటింటికీ తిరుగుతూ ఓటర్లను కలుసుకుని,పార్టీ ప్రచార కరపత్రాలను పంపిణీ చేశారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి తనను అఖండ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.

ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ కడప రంగస్వామి మీడియాతో మాట్లాడుతూ,గత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో నేతన్న నేస్తం పథకం ద్వారా చేనేత కార్మికులకు ఆర్థికంగా అండగా నిలిచామని తెలిపారు. అదేవిధంగా 47వ వార్డులో అర్హులైన లబ్ధిదారులకు పింఛన్లు,ఇంటి స్థలాలు తదితర సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేశామని పేర్కొన్నారు.

రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కడప పద్మావతికి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని ఆయన ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.ఈ ప్రచార కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

# కుకునూరు తెలుగుదేశం పార్టీ తరుపున ఎంపీటీసి 1 అభ్యర్థిగా పిచ్చుక రాజు

ఎవరి నామస్మరణతో సమస్యలు పారిపోతాయో, ఎవరి పేరు మానవత్వానికి ప్రతీకగా నిలుస్తుందో, ఆపదలో శత్రువు సైతం నీ వెంటే నడుస్తానని ఎవరిని నమ్ముతాడో, కులమతాలకతీతంగా ఎవరితో కలిసి ముందుకు సాగుతారో – అలాంటి గొప్ప వ్యక్తి, తాను నమ్మిన సిద్ధాంతాల కోసం, పార్టీ కోసం అహర్నిశలు శ్రమించిన నాయకుడు శ్రీ పిచ్చుక రాజు. సేవే లక్ష్యంగా, ప్రేమే మార్గంగా భావించే ఆయన, కుక్కునూరు మండలంలో 108 లేని సమయంలో గర్భిణీ స్త్రీలకోసం ఉచిత ఆటో సేవలను ఏర్పాటు పేసెంట్ ను భద్రాచలం రిఫర్ చేస్తే సొంత డబ్బులతో డీజిల్ కోటించి చేసి ఎవరికీ సాధ్యంకాని సాహసం చేశారు. బిజెపి, జనసేన పార్టీల బలపరిచిన కుక్కునూరు 1 ఎంపీటీసి అభ్యర్థిగా టిడిపి తరపున ఆయన బరిలో నిలుస్తున్నారు. ఎంపీటీసి పరిధిలోని గ్రామస్తులందరూ, ఓటర్లందరూ రాజకీయాలను పక్కనపెట్టి, మంచి వ్యక్తిత్వం, విశాల హృదయం కలిగిన ఆయనను ఆశీర్వదించాలి. ఎవరి ఇంట్లో ఏ శుభకార్యమైనా, కష్టనష్టాలొచ్చినా "నేనున్నాను" అంటూ ముందుండే నాయకుడు మన రాజన్న. మండల పార్టీ నాయకులను సమన్వయం చేస్తూ అందరినీ ఒక తాటిపైకి తెస్తున్నారు. పేద విద్యార్థుల భవిష్యత్తు కోసం విద్యావ్యవస్థలో అడుగుపెట్టి, బడుగు బలహీన వర్గాల పిల్లలకు అతి తక్కువ ఫీజులతో నాణ్యమైన విద్యనందిస్తూ ప్రజల ప్రశంసలు అందుకుంటున్నారు. పార్టీ ముఖ్య నాయకుల పుట్టినరోజులను ముందుండి మరీ జరుపుతూ, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి పాలు, పండ్లు పంపిణీ చేస్తూ, ఎవరికీ ఏ ఆపద వచ్చినా ఆపద్బాంధవుడిగా నిలుస్తున్నారు.

కుక్కునూరు 1 ఎంపీటీసి స్థానం జనరల్ అయిన తెలుగు దేశం పార్టీ గురించి వెనుకాముందు ఆలోచించకుండా ఆయన తన పేరును ముందుగానే ప్రకటించడం ఆయన ప్రజాసేవకు నిదర్శనమని అభిమానులు, కార్యకర్తలు భావిస్తున్నారు. ప్రత్యర్థి ఎంత బలవంతుడైనప్పటికీ, తాను చేసిన సేవలతో అవలీలగా విజయం సాధించగలనన్న ధీమా ఆయనది. కావున ప్రజలందరూ పార్టీలకు అతీతంగా ఆయన చేసిన



సేవలను గుర్తుంచుకుని, ఆయన ద్వారా లబ్ధి పొందిన ప్రతి ఒక్కరూ సైకిల్ గుర్తుపై ఓటు వేసి, మా అన్న పిచ్చుక రాజును అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరుతున్నాము.

# దేశాన్ని కాపాడుతున్నది యువతనే!

స్టాక్ మార్కెట్‌లో రక్త కన్నీరు ఆగడం లేదు. లక్షల కోట్ల సంపద ఆవిరి అవుతున్నది. గడిచిన రెండున్నరేండ్ల నుంచి మార్కెట్ తిరోగమన దిశలో పయనిస్తున్నది. దేశంలో అప్రజాస్వామిక విధానాల పట్ల జెన్–జీ యువత ఉద్యమిస్తున్నది. నియంతృత్వం మీద పోరాటం చేసే శక్తులు ఇంకా ఉన్నాయని నిరూపించింది. దేశంలోని ప్రజాస్వామ్యాన్ని మాత్రమే కాదు చివరకు మన ఆర్థిక వ్యవస్థను బతికిస్తున్నది కూడా యువతనే. 'విదేశాల్లో అంట్లు తోమి బతుకుతున్నారు' అని యువతను ఉద్దేశించి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చులకన చేసి మాట్లాడినా, ప్రశ్నిస్తున్న యువతను 'దిమాగీ నక్సల్స్' అని ప్రధాని నరేంద్ర మోదీ చిన్నచూపు చూస్తున్నా దేశాన్ని ఆర్థికంగా కుంగిపోకుండా నిలబెడుతున్నది యువతనే. ప్రపంచంలో ముడి చమురు ధర 114.22 డాలర్లకు, డాలర్‌తో రూపాయి మారకం విలువ రూ.94.93 చేరుకున్నది. పులి మీద పుట్రలా ఈ రెండు దెబ్బలు సరిపోవు అని విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు రెండేండ్లలోనే రూ.5.5 లక్షల కోట్ల నిధులు మన మార్కెట్ నుంచి తరలించుకు వెళ్లారు. ఈ మూడు దెబ్బలతో మన స్టాక్ మార్కెట్ మాత్రమే కాదు, మొత్తం ఆర్థిక వ్యవస్థ కుప్పకూలే పరిస్థితి నెలకొన్నది. ఈ స్థితి నుంచి దేశాన్ని ఆర్థికంగా రక్షిస్తున్నది యువతనే.

ప్రపంచంలో అనేక దేశాల్లో ఉద్యోగాలు చేస్తూ తమ సంపాదనను ఇండియాకు పంపిస్తున్న యువత వల్ల విదేశీ మారకద్రవ్యం నిలువలు అడుగంటకుండా గౌరవ ప్రదంగా నిలిచాయి. కరోనా తర్వాత మన దేశంలోని యువత ఉద్యోగ భద్రత లేకపోవడం, భవిష్యత్తు కోసం పొదుపు అనే ఆలోచన చేయడం మొదలు పెట్టారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్(సిప్) ద్వారా నెలనెలా పెద్ద మొత్తంలో యువత ఇన్వెస్ట్ చేస్తున్నారు.



విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్‌లు ఎంత వేగంగా నిధులు తీసుకువెళ్తున్నారో అంతే వేగంగా యువత సిప్ ద్వారా ఆ లోటును భర్తీ చేస్తున్నది. దేశవిదేశాల్లోని యువత ఇప్పుడు ఆదుకోకపోయి ఉంటే దేశం మరింతగా ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయి ఉండేది. ఇలాంటి యువతకు పాలకులు 'దిమాగీ నక్సల్స్' అని పేరు పెట్టినా, అంట్లు తోమడానికి విదేశాలకు వెళ్తారు అని తిట్టినా దేశాన్ని ఇప్పుడు ఆర్థికంగా ఆదుకుంటున్నది వాళ్లే. క్రూడ్ ఆయిల్ దిగుమతి బిల్లు ఏటా 137 బిలియన్ డాలర్లు, అంటే మన రూపాయల్లో రూ.11.5 లక్షల కోట్లు.

విదేశాల్లో పని చేసే భారతీయులు ఏటా పంపే నిధులు 135.46 బిలియన్ డాలర్లు అంటే రూ.11.4 లక్షల కోట్లు. క్రూడ్ ఆయిల్ బిల్లుకు మనం చెల్లించే నిధులు, విదేశాల నుంచి మన మనవాళ్లు పంపే నిధులు దాదాపు సమానంగా ఉన్నాయి. విదేశీ మారకద్రవ్యం విషయంలో విదేశాల్లో పని చేసే మన వాళ్లు దేశానికి ఈ విధంగా అండగా నిలిచారు.

ఇక సిప్‌ల ద్వారా మన యువత 2025–26 ఆర్థిక సంవత్సరంలో రూ.3.5 లక్షల కోట్లు ఇన్వెస్ట్ చేశారు. అదే సమయంలో విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్‌లు రూ.1.81 లక్షల కోట్లు దేశం నుంచి తరలించుకుపోయారు. నిరుడు విదేశీ పెట్టుబడిదారులు తరలించిన దాని కన్నా మన వాళ్లు సిప్ ద్వారా ఇన్వెస్ట్ చేసింది దాదాపు రెట్టింపు. అయితే ఇది ఇప్పుడు చాలా వేగంగా రివర్స్ అవుతున్నది. ఈ సెప్టెంబర్‌లో సిప్‌ల ద్వారా రూ.32,490 కోట్ల పెట్టుబడులు వస్తే అదే నెలలో విదేశీ పెట్టుబడి దారులు రూ.44,013 కోట్లు వెనక్కి తీసుకున్నారు. ప్రభుత్వం చర్యలు తీసుకోకపోతే ఈ అంతరం చాలా వేగంగా పెరిగే అవకాశం ఉన్నది. సిప్‌ల ద్వారా ఇన్వెస్ట్ చేస్తున్నది ఎక్కువగా యువతనే. సిప్‌లపై రెండున్నరేండ్ల నుంచి ఎలాంటి లాభం లేదు. పైగా దాదాపు 25 శాతం వరకు నష్టం వచ్చింది. మార్కెట్లో పరిస్థితి ఇలానే ఉంటే క్రమంగా సిప్‌ల మీద ఆసక్తి తగ్గుతుంది.

విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు గత తొమ్మిదేండ్లలో మన దేశంలో ఎంత మొత్తం ఇన్వెస్ట్ చేశారో, కేవలం రెండేండ్లలో అంత మొత్తం వెనక్కి తీసుకున్నారు. 2015 అక్టోబర్ నుంచి 2024 అక్టోబర్ నాటికి మన మార్కెట్‌లో 63.5 బిలియన్ డాలర్‌ల పెట్టుబడులు వచ్చాయి. 2024 అక్టోబర్ నుంచి 2026 అక్టోబర్ నాటికి 63.6 బిలియన్ డాలర్‌ల పెట్టుబడులు ఉపసంహరించుకున్నారు. ఈ నెల ముగింపునకు ఇంకా వారం రోజుల గడువు ఉన్నది. విదేశీ సంస్థాగత పెట్టుబడిదారుల నిధుల తరలింపు ఆగడం లేదు.

ఇక్కడ కాకపోతే ఇంకెక్కడ పెట్టుబడి పెడతారు అని స్టాక్ మార్కెట్ నిపుణులు ఏడాది క్రితం ఆత్మవిశ్వాసంతో ప్రకటించేవారు. నిధుల తరలింపు ప్రవాహం ఆగకపోవడంతో ఇక్కడ కాక పోతే ఇంకెక్కడ ఇన్వెస్ట్ చేస్తారు అనేవారి మాటల్లో ఇప్పుడు ఆ ఆత్మవిశ్వాసం కనిపించడం లేదు. మన రూపాయల్లో అంటే 2026 అక్టోబర్ నాటికి రూ.5.5 లక్షల కోట్ల వరకు పెట్టుబడులు ఉపసంహరించుకున్నారు. ఏఐ సెమీ కండక్టర్ రంగాల్లోకి నిధులు తరలి వెళ్తున్నాయని మొదట నిపుణులు అంచనా వేశారు. ఆ దేశాల్లో ఏఐ బుడగ పేలిపోయినప్పటికీ మన దేశం నుంచి నిధుల ప్రవాహం తరలివెళ్లడం ఆగలేదు. అక్కడ ఏఐ ప్రతికూల పరిస్థితుల్లో మన దేశానికి పెట్టుబడులు తరలి రావాలి. కానీ రావడం కాదు. కనీసం మన దేశం నుంచి నిధులు తరలివెళ్లడం కూడా ఆగలేదు. విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు మన దేశం నుంచి నిధులు తరలించుకువెళ్లడం గురించి ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ విచిత్రమైన వాదన చేశారు. మన దేశ మార్కెట్ నుంచి సులభంగా నిధులు తరలించుకు వెళ్లే అవకాశం ఉన్నది కాబట్టి విదేశీ సంస్థాగత పెట్టుబడి దారులు నిధులు తలరిస్తున్నారట. దొంగతనాలు ఎందుకు జరుగుతున్నాయి అంటే 'సంపద ఉన్నది కాబట్టి దొంగతనాలు జరుగుతున్నాయి' అని సమర్థించుకున్నట్టుగా ఉన్నది. దేశంలోకి విదేశీ నిధులు రావడం అంటే దేశంలో ఉపాధి అవకాశాలు పెరుగడం. నిధులు తరలివెళ్తున్నాయి అంటే ఉపాధి అవకాశాలకు గండి పడుతున్నదని అనే అర్థం. ఈ విషయం పాలకులు గ్రహించాలి. స్టాక్ మార్కెట్‌లో రక్తపాతాన్ని అడ్డుకోవడానికి, నిధుల తరలింపునకు సరైన కారణాలను కేంద్ర ప్రభుత్వం అర్థం చేసుకోకపోతే, సమస్య పరిష్కారానికి పూనుకోక పోతే, దేశ ఆర్థిక వ్యవస్థ మరింత సంక్షోభంలో పడుతుంది.

## 4 లక్షల నుంచి 2 లక్షలకు..

## వెండి ధర ఎందుకు తగ్గుతోంది?

ఇంటర్నెట్ డెస్క్: బంగారం, వెండి ధరలు గత కొన్ని రోజులుగా విలువను కోల్పోతున్నాయి. ఇంధన ధరలు పెరుగుతుండడం, పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు, వడ్డీ రేట్ల పెంపు వంటివి ఈ రెండు లోహాలపై ప్రభావం చూపుతున్నాయి. ముఖ్యంగా వెండి గరిష్ఠాల నుంచి సగానికి పైగా పతనమై రూ.2 లక్షల దిగువకు చేరింది. వెండి ఈ ఏడాది జనవరిలో ఔన్సు 120 డాలర్లు పలికింది. మల్టీ కమొడిటీ ఎక్స్ఛేంజీలో దీని ధర అప్పట్లో రూ.4 లక్షలు దాటింది. ప్రస్తుతం అంతర్జాతీయ మార్కెట్‌లో ఔన్సు వెండి 53 డాలర్లకు పడిపోయింది. దీంతో కిలో వెండి ధర రూ.1.9 లక్షలకు చేరింది. పశ్చిమాసియా సంక్షోభం, ముఖ్యంగా సౌదీ అరేబియాలో చోటుచేసుకుంటున్న ఇటీవలి పరిణామాల వల్ల చమురు ధరలు పెరుగుతున్నాయి. బ్రెంట్ క్రూడ్ ప్రస్తుతం 116 డాలర్లకు చేరుకుంది. దీంతో ద్రవ్యోల్బణ భయాలు పెరుగుతున్నాయి. ద్రవ్యోల్బణం ముప్పు వల్ల యూఎస్ ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను దీర్ఘకాలం పాటు గరిష్ఠ స్థాయిలోనే ఉంచుతుందన్న అంచనాలు బలపడ్డాయి. దీనివల్ల అమెరికా డాలర్ బలపడి బంగారం, వెండి వంటి విలువైన లోహాలపై ఒత్తిడి పడుతోంది. మరోవైపు బంగారంతో పోలిస్తే వెండిని పారిశ్రామిక అవసరాలకు ఎక్కువగా వినియోగిస్తుంటారు. అయితే, ప్రపంచ మార్కెట్లలో ప్రతికూల పరిస్థితులు, భౌగోళిక రాజకీయ అనిశ్చితుల వల్ల ఆర్థిక వృద్ధి మందగిస్తుందన్న ఆందోళనలు వెండికి పారిశ్రామిక డిమాండ్ తగ్గింది. దీంతో వెండి ధర పతనం అవుతోంది.




# సంపాదకీయం

## జలసంరక్షణే శ్రీరామరక్ష

నీటిబొట్టును నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్తు ఎడారే.. ప్రజల బాధ్యతతో పాటు ప్రభుత్వాల చిత్తశుద్ధి అవసరం! ప్రపంచవ్యాప్తంగా వాతావరణ మార్పు లు తీవ్ర సవాళ్లను విసురుతున్నాయి. ఇందులో ప్రధానంగా భారత్ లాంటి వ్యవసాయ ఆధారిత దేశాలను వణికిస్తున్న అతిపెద్ద సమస్య 'ఎల్‌నినో'. పసిఫిక్ మహాసముద్రంలో ఉపరితల జలాలు అసాధారణంగా వేడెక్కడం వల్ల ఏర్పడే ఈ పరిస్థితి.. మన దేశంలో రుతుపవనాల గమనాన్ని దెబ్బతీసి, తీవ్ర కరవు పరిస్థితులకు, అకాల వర్షాలకు కారణమవుతోంది. దీనివల్ల తాగునీటి ఎద్దడి, సాగునీటి కొరత, ఆహార సంక్షోభం, ద్రవ్యోల్బణం పెరిగే ప్రమాదం ఉంది. ఈ విపత్తును ఎదుర్కోవడానికి కేవలం ప్రభుత్వంపైనే భారం వేయకుండా.. ప్రభుత్వ యంత్రాంగం, సామాన్య ప్రజలు సంయుక్తంగా బాధ్యత వహించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఒకవైపు ఆకాశం నుంచి కురిసిన వర్షపు నీరు వృథాగా సముద్రంలో కలుస్తోంది.. మరోవైపు గొంతు తడుపుకునేందుకు గుక్కెడు నీటి కోసం ప్రజలు ఎదురుచూడాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఒకప్పుడు నీటితో కళకళలాడిన చెరువులు నేడు కబ్జాలకు గురవుతున్నాయి. భూగర్భజలాలు అడుగంటుతున్నాయి. బోర్లు ఎండిపోతున్నాయి. అయినా మన నీటి వినియోగపు అలవాట్లలో ఆశించిన మార్పు రావడం లేదు. ఈ పరిస్థితి ప్రకృతి వైపరీత్యం మాత్రమే కాదు.. మన నిర్లక్ష్యానికి కూడా అద్దం పడుతోంది. నీటి సంక్షోభం ముంచుకొచ్చిన తర్వాత పరిష్కారాల కోసం పరుగులు తీయడం కంటే, నీటి కొరత రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవడమే నిజమైన అభివృద్ధి. తగ్గుతున్న జలవనరులు.. పెరుగుతున్న ముప్పు జలం లేనిదే జీవం లేదు. వ్యవసాయం, పరిశ్రమలు, ప్రజారోగ్యం, పర్యావరణం.. ఇలా ప్రతి రంగానికీ నీరే ఆధారం. కానీ పెరుగుతున్న జనాభా, పట్టణీకరణ, భూగర్భజలాల అధిక వినియోగం, చెరువులు కుంటల ఆక్రమణలు, వర్షపు నీటి సంరక్షణలో నిర్లక్ష్యం జలవనరులపై తీవ్ర ఒత్తిడిని పెంచుతున్నాయి. పట్టణాల్లో కాంక్రీటు నిర్మాణాలు విస్తరించడంతో వర్షపు నీరు భూమిలోకి ఇంకే అవకాశాలు తగ్గుతున్నాయి. గ్రామాల్లో సంప్రదాయ జలవనరుల నిర్వహణ బలహీనపడుతున్న ప్రాంతాల్లోనూ నీటి లభ్యత సమస్యగా మారుతోంది. వర్షాలు పడినప్పుడు నీటిని నిల్వ చేసుకోలేక పోవడం, ఎండాకాలంలో నీటి కోసం ఇబ్బందులు పడటం మన జల నిర్వహణలోని లోపాలను స్పష్టం చేస్తున్నాయి. భూమిలోకి చేరుతున్న నీటికంటే బోర్లద్వారా తోడుతున్న నీరు ఎక్కువైతే భూగర్భజలాల మట్టం తగ్గిపోవడం తప్పదు. దీని ప్రభావం తాగునీటి సరఫరాపైనే కాకుండా వ్యవసాయ ఉత్పత్తి, రైతుల ఆదాయం, కుటుంబాల ఆర్థిక పరిస్థితిపైనా పడుతుంది. ప్రతి ఇంటి నుంచే మార్పు మొదలవ్వాలి. నీటి సమస్యను ప్రభుత్వం మాత్రమే పరిష్కరించలేదని, ప్రజలు మాత్రమే పరిష్కరించలేరని గుర్తించాలి. ఇరువురి భాగస్వామ్యం తప్పనిసరి. వర్షాకాలంలో ఇంటి పైకప్పుపై పడే వర్షపు నీటిని సేకరించి భూమిలోకి ఇంకేలా చేయడానికి ఇంకుడు గుంతలు, వర్షపు నీటి సేకరణ వ్యవస్థలను ఏర్పాటు చేసుకోవాలి. నీటి సంరక్షణ అంటే నీటిని తక్కువగా వినియోగించడం మాత్రమే కాదు.. వర్షపు నీటిని ఒడిసిపట్టడం, భూగర్భజలాలను పెంచడం, అందుబాటులో ఉన్న నీటిని సమర్థంగా ఉపయోగించడం కూడా. ప్రభుత్వాల బాధ్యత మరింత కీలకం. జలసంరక్షణలో ప్రభుత్వాలు మాటలకే పరిమితం కాకుండా ఫలితాలు కనిపించే చర్యలు చేపట్టాలి. ముందుగా గ్రామాలు, పట్టణాల్లోని చెరువులు, కుంటలు, కాలువలు, ఇతర సహజ జలవనరులపై సమగ్ర సర్వే నిర్వహించాలి. ఆక్రమణలను చట్టబద్ధమైన ప్రక్రియ ద్వారా తొలగించి, నీరు చేరే మార్గాలను పునరుద్ధరించాలి. అవసరమైన చోట పూడికతీత చేపట్టి, చెరువుల నిల్వ సామర్థ్యాన్ని పెంచాలి. వర్షపు నీరు సహజంగా ప్రవహించే మార్గాలు మూసుకుపోకుండా చర్యలు తీసుకోవాలి. కొత్త భవనాల్లో వర్షపు నీటి సంరక్షణ వ్యవస్థలు నిబంధనలకు అనుగుణంగా ఏర్పాటు అయ్యేలా చూడాలి. ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, ఆసుపత్రులు, అపార్ట్‌మెంట్లు, వాణిజ్య సముదాయాల్లో ఈ వ్యవస్థల నిర్వహణను పర్యవేక్షించాలి. ఇంకుడు గుంతలు నిర్మించడం వరకే కాకుండా అవి సక్రమంగా పనిచేస్తున్నాయా లేదా అన్నది కూడా పరిశీలించాలి. గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలు తమ పరిధిలోని నీటి లభ్యత, వినియోగం, వృథా, భూగర్భజలాల పరిస్థితిని అంచనా వేసి స్థానిక జల ప్రణాళికలు రూపొందించాలి. తాగునీటి పైపుల లీకేజీలను త్వరగా సరిచేయాలి. నీటి సరఫరాలో జరిగే నష్టాలను తగ్గించాలి. నీటి నాణ్యతను క్రమం తప్పకుండా పరీక్షించి ప్రజలకు సురక్షితమైన తాగునీటిని అందించాలి. వ్యవసాయ రంగంలో నీటి వినియోగాన్ని మెరుగుపరచడం అత్యవసరం. రైతులకు బిందు సేద్యం, తుంపర సేద్యం వంటి సూక్ష్మ సేద్య పద్ధతులపై అవగాహన కల్పించాలి. నేల స్వభావం, వర్షపాతం, నీటి లభ్యతకు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకునేలా శాస్త్రీయ సలహాలు అందించాలి. అవసరానికి మించి నీటిని పెట్టకుండా పంట అవసరాన్ని బట్టి సాగునీటిని అందించే పద్ధతులను ప్రోత్సహించాలి. చెరువులు, కుంటలు, చిన్న నీటి నిల్వ కేంద్రాలను పునరుద్ధరించి వర్షపు నీటిని వ్యవసాయానికి ఉపయోగపడేలా చేయాలి. రైతులకు సాంకేతిక సహాయం, శిక్షణ, సూక్ష్మ సేద్య పరికరాలకు తగిన ప్రోత్సాహకాలు అందించాలి. మరిన్ని కనుగొనండి వార్తాపత్రిక యాక్సెస్ ప్రాంతీయ వార్తలు సేవ రాష్ట్ర వార్తలు సేవ మురుగునీటిని శుద్ధి చేసి, తాగునీరు అవసరం లేని పారిశ్రామిక, ఇతర పనులకు ఉపయోగించే వ్యవస్థలను పట్టణాల్లో బలోపేతం చేయాలి. జలసంరక్షణకు జవాబుదారీతనం అవసరం ప్రభుత్వాలు పథకాలు ప్రకటించడం, నిధులు కేటాయించడం మాత్రమే సరిపోదు. వాటి అమలును నిరంతరం పర్యవేక్షించాలి. స్థానిక ప్రజలు, రైతు సంఘాలు, స్వచ్ఛంద సంస్థలను పర్యవేక్షణలో భాగస్వాములను చేయాలి. ఈ రోజు మనం కాపాడే ప్రతి నీటి బొట్టు రేపటి తరాల జీవనానికి భరోసా కావాలి. నీటి కోసం భవిష్యత్తులో యుద్ధాలు చేయాల్సిన పరిస్థితి రాకుండా ఉండాలంటే, ఈ రోజే జలసంరక్షణకు నడుం బిగించాలి. ప్రభుత్వాలు బాధ్యతతో ముందడుగు వేయాలి.. ప్రజలు భాగస్వాములు కావాలి.. జలసంరక్షణ ప్రతి ఇంటి సంకల్పంగా, ప్రతి గ్రామం లక్ష్యంగా, ప్రతి ప్రభుత్వ వ్యవస్థ కర్తవ్యంగా మారాలి. నీటిని కాపాడుకుందాం.. భవిష్యత్తును నిలబెట్టుకుందాం!



# సాయిదుర్గ తేజ్ కొత్త సినిమాలో 'కాంతార' బ్యూటీ..

## అటవీ నేపథ్యంలో భారీ యాక్షన్ డ్రామా!

మెగా సుప్రీం హీరో సాయిదుర్గా తేజ్ వరుసగా విభిన్న కథాంశాలను ఎంచుకుంటూ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతున్నారు. ఇప్పటికే పలు వైవిధ్యమైన చిత్రాలతో గుర్తింపు తెచ్చుకున్న ఆయన.. ఇప్పుడు మరో ఆసక్తికరమైన ప్రాజెక్ట్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నట్లు సమాచారం. దర్శకుడు తేజ కాకుమాను తెరకెక్కించనున్న ఈ సినిమాను నిర్మాత అనిల్ సుంకర నిర్మించనున్నారు. అటవీ నేపథ్యంలో సాగే యాక్షన్ డ్రామాగా ఈ చిత్రం రూపొందనుందని సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. సాయిదుర్గా తేజ్, తేజ కాకుమాను కాంబినేషన్‌లో రానున్న ఈ కొత్త సినిమా కథాంశంపై ఆసక్తి నెలకొంది. ఈ చిత్రంలో అడవి నేపథ్యంలో సాగే సన్నివేశాలు, భారీ యాక్షన్ ఎపిసోడ్లు ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయని సమాచారం. గ్రాఫిక్స్, విజువల్ ఎఫెక్ట్స్‌కు కూడా ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం సినిమాకు సంబంధించిన ప్రీ-ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయని, ఈ నెలాఖరులో రెగ్యులర్ షూటింగ్ ప్రారంభించే యోచనలో చిత్రబృందం ఉన్నట్లు సమాచారం. అయితే షూటింగ్ ప్రారంభ తేదీ, కథాంశానికి సంబంధించిన పూర్తి వివరాలపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఈ సినిమాలో సాయిదుర్గా తేజ్‌కు జోడీగా కన్నడ నటి సప్తమి గౌడ నటించనున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. 'కాంతార' చిత్రంతో దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న ఆమె.. ఈ సినిమాలో కథానాయికగా ఎంపికైనట్లు ప్రచారం జరుగుతోంది. అయితే చిత్రబృందం నుంచి పూర్తి క్లారిటీ రావాల్సి ఉంది. సప్తమి గౌడ గతంలో నితిన్ నటించిన 'తమ్ముడు' సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమయ్యారు. అలాగే హిందీ చిత్రం 'ది వ్యాక్సిన్ వార్'లోనూ నటించారు. కన్నడ చిత్ర పరిశ్రమలో తనకంటూ గుర్తింపు తెచ్చుకున్న ఆమెకు సాయిదుర్గా తేజ్ సరసన అవకాశం వస్తే, అది ఆమె కెరీర్‌కు మరో ముఖ్యమైన ప్రాజెక్ట్‌గా నిలిచే అవకాశం ఉంది. మరోవైపు సాయిదుర్గా తేజ్ నటిస్తున్న భారీ పాన్ ఇండియా చిత్రం 'సంబరాల ఏటిగట్టు'పై కూడా అంచనాలు ఉన్నాయి. రోహిత్ కేపీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ యాక్షన్ చిత్రాన్ని ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ నిర్మిస్తోంది. కె. నిరంజన్ రెడ్డి, చైతన్య రెడ్డి నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు.

# నవంబర్ 1న ఆర్‌సీ17 పూజా కార్యక్రమాలు



గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్ మరియు క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్ కాంబినేషన్‌లో వస్తున్న ప్రాజెక్ట్ ఆర్‌సీ 17 ఇండస్ట్రీలో సంచలనాత్మక విజయాలను నమోదు చేసిన 'రంగస్థలం' చిత్రం తర్వాత ఈ క్రేజీ కాంబో మరోసారి రిపీట్ అవుతుండటంతో సినిమాపై అంచనాలు ఆకాశాన్ని తాకాయి. ఈ సినిమా ఎప్పుడు ప్రారంభమవుతుందా అని మెగా అభిమానులు మరియు సినీ ప్రియులు ఎంతో ఆతృతగా ఎదురుచూస్తున్న తరుణంలో, ఎట్టకేలకు మేకర్స్ నుంచి మోస్ట్ ఎవైటెడ్ అఫీషియల్ అప్‌డేట్ వచ్చేసింది. ఈ భారీ ప్రాజెక్ట్‌ను మొదటగా దసరా పండుగ రోజునే అత్యంత వైభవంగా పూజా కార్యక్రమాలతో లాంచ్ చేయాలని చిత్ర యూనిట్ భావించింది. అయితే ఆ సమయంలో ముహూర్తం సరిపడకపోవడం మరియు కొన్ని సాంప్రదాయ కారణాలరీత్యా ఈ ఓపెనింగ్ కార్యక్రమాన్ని కొద్దిరోజులు వాయిదా వేయాల్సి వచ్చింది. ఆ తర్వాత అక్టోబర్ చివరి వారంలో ఈ సినిమా లాంఛింగ్ ఉంటుందని మైత్రీ మూవీ మేకర్స్ సహ నిర్మాత వై.రవిశంకర్ గతంలో హింట్ ఇచ్చిన విషయం తెలిసిందే. తాజాగా జరిగిన ఒక మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ సినిమా పూజా కార్యక్రమాలకు సంబంధించిన ఖచ్చితమైన తేదీని అధికారికంగా రివీల్ చేశారు. వచ్చే నెల నవంబర్ 1వ తేదీన ఎంతో గ్రాండ్‌గా ఆర్‌సీ 17 పూజా కార్యక్రమాలను నిర్వహించి ఈ చిత్రాన్ని అధికారికంగా లాంచ్ చేయబోతున్నట్లు ఆయన స్పష్టం చేశారు. కేవలం పూజతో సరిపెట్టకుండా, లాంఛింగ్ పూర్తయిన వెంటనే ఏ మాత్రం ఆలస్యం చేయకుండా రెగ్యులర్ షూటింగ్ పనులను కూడా శరవేగంగా ప్రారంభించేందుకు చిత్ర యూనిట్ సన్నాహాలు చేస్తోంది. సుకుమార్ మార్క్ మేకింగ్, రామ్‌చరణ్ గ్లోబల్ ఇమేజ్ తోడవుతుండటంతో ఈ సినిమా ఏకంగా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాయడం ఖాయమని ట్రేడ్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. ఎట్టకేలకు సినిమా ప్రారంభోత్సవానికి ముహూర్తం ఖరారు కావడంతో మెగా అభిమానులు ప్రస్తుతం ఫుల్ ఖుష్ అవుతున్నారు మరియు సోషల్ మీడియాలో ఈ అప్‌డేట్‌ను ట్రెండ్ చేస్తున్నారు.

# సూర్య సినిమా కోసం 'కల్ట్' టైటిల్ అడిగారు.. కానీ నేను ఇవ్వలేదు విశ్వక్ సేన్



టాలీవుడ్ మాస్ కా దాస్ విశ్వక్ సేన్ తాజాగా నటిస్తూ, స్వయంగా దర్శకత్వం వహిస్తున్న క్రేజీ ప్రాజెక్ట్ కల్ట్. ఈ సినిమా టైటిల్‌కు సంబంధించి తాజాగా ఓ ఆసక్తికరమైన వార్త టాలీవుడ్ వర్గాల్లో తెగ చక్కర్లు కొడుతోంది. కోలీవుడ్ స్టార్ హీరో సూర్య నటించబోయే ఒక భారీ సినిమా కోసం చిత్ర యూనిట్ సభ్యులు ముందుగా ఈ 'కల్ట్' టైటిల్‌ను తమకు ఇవ్వాలని అడిగినట్లు విశ్వక్ సేన్ స్వయంగా వెల్లడించారు. తమ సినిమా కథకు మరియు నేపథ్యానికి ఈ టైటిల్ అత్యంత సరిగ్గా సరిపోతుందని వారు భావించినట్లు ఆయన తెలిపారు. అయితే, ఆ టైటిల్ తన సినిమాలోని పాత్రకు, కథాంశానికి మరింత పర్ఫెక్ట్‌గా సూట్ అవుతుందని గట్టిగా నమ్మడంతో, సూర్య టీమ్ అడిగినప్పటికీ తాను ఆ టైటిల్‌ను ఇవ్వడానికి సున్నితంగా నిరాకరించినట్లు విశ్వక్ సేన్ స్పష్టం చేశారు. అయితే, అది సూర్య నటించబోయే ఏ సినిమాకు సంబంధించిన టైటిల్ అనే దానిపై మాత్రం ఆయన ఎలాంటి క్లారిటీ ఇవ్వలేదు. ప్రస్తుతం ఈ ఇంట్రెస్టింగ్ మేటర్ టాలీవుడ్ మరియు కోలీవుడ్ సినీ సర్కిల్స్‌లో హాట్ టాపిక్‌గా మారగా, దీనికి సంబంధించిన చర్చలు సోషల్ మీడియాలో జోరుగా సాగుతున్నాయి.

# రాముడు, సీత ప్రేమకు సంగీత రూపం..

## 'రామాయణ' నుంచి 'రంగులు రంగులే' పాట విడుదల!



భారతీయ ఇతిహాసం 'రామాయణం' ఆధారంగా తెరకెక్కుతున్న భారీ చిత్రం నుంచి విడుదలవుతున్న ప్రతి ప్రచార చిత్రం, పాట ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచుతోంది. తాజాగా ఈ చిత్రం నుంచి మూడో పాటగా 'రంగులు రంగులే' విడుదలైంది. శ్రీరాముడు, సీతాదేవి మధ్య ఉన్న ప్రేమానుబంధాన్ని ఆవిష్కరిస్తూ రూపొందించిన ఈ పాట శ్రోతలను ఆకట్టుకుంటోంది. మధురమైన సంగీతం, హృద్యమైన సాహిత్యం, అందమైన దృశ్యాలతో పాటను ప్రత్యేకంగా తీర్చిదిద్దారు. ఈ పాటకు ప్రముఖ సంగీత దర్శకుడు ఏఆర్ రెహమాన్ సంగీతం అందించారు. ఆయన తనదైన శైలిలో మధురమైన స్వరాలను, ఆకట్టుకునే సంగీత వాయిద్యాలను మేళవించి పాటను రూపొందించారు. గేయ రచయిత రాకేందు మౌళి అందించిన సాహిత్యం రాముడు, సీతల మధ్య ఉన్న అనుబంధాన్ని, వారి భావోద్వేగాలను ప్రతిబింబించేలా ఉంది. రాఘవ్ కౌశిక్, వైశాలి సామంత్ తమ స్వరాలతో పాటకు మరింత అందాన్ని తీసుకొచ్చారు. 'రంగులు రంగులే' పాటలో రాముడు, సీతల జీవిత ప్రయాణంలోని కీలక ఘట్టాలను చూపించారు. స్వయంవరంలో తొలిసారి కలుసుకోవడం, ఆ తర్వాత వివాహ బంధంతో ఒక్కటవడం, అయోధ్యలో కలిసి గడిపిన మధుర క్షణాలు, అరణ్యవాసానికి బయలుదేరడం వంటి సన్నివేశాలు పాటలో కనిపిస్తాయి. ఈ దృశ్యాల ద్వారా వారి ప్రేమలోని ఆప్యాయత, పరస్పర అనుబంధం, జీవితంలో ఎదురైన కీలక మలుపులను చూపించే ప్రయత్నం చేశారు. రాముడిగా రణ్‌బీర్ కపూర్, సీతాదేవిగా సాయి పల్లవి నటిస్తున్నారు. వీరిద్దరూ తెరపై కనిపించే తీరు, పాత్రలకు అనుగుణంగా వారి హావభావాలు ఈ పాటకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. భారీ స్థాయిలో రూపొందుతున్న 'రామాయణ'ను రెండు భాగాలుగా ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు. మొదటి భాగాన్ని నవంబరు 5న విడుదల చేయనున్నట్లు చిత్ర బృందం ప్రకటించింది. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు, పాటలు సినిమాపై అంచనాలను పెంచుతున్నాయి. తాజాగా విడుదలైన 'రంగులు రంగులే' పాట రాముడు, సీతల ప్రేమకథను సంగీత రూపంలో ఆవిష్కరించడంతో ప్రేక్షకుల దృష్టిని ఆకర్షిస్తోంది.

PENSATTA TELUGU DAILY Printed, Published, Owned by CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 ,Publishe at D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 . And Printed at Chaitanya Vaaradhi printers, Do.No 2-99 Bharanikam, Paravada Anakapalli, Visakhapatnam- 531 021. Editor: CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 , Cell: 99853 15759, RNI. No APTEL/2023/87729, E-mail:anilchinthamneni@gmail.com